# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 28 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 234 | పేజీలు 10 | వెల : 6/-


## రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం



- తెరపైకి డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు
- సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా

హైదరాబాద్,ఫిబ్రవరి 27 : గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతో పాటు.. రాడిసన్ హోటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

## తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

- దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టుబడు వచ్చాయి
- ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ
- బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి 27 : తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్-2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతినిధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి మిగతా 10లో..

## రుణమాఫీపై బహిరంగ చర్చకు రావాలి



- రూ.34 వేల కోట్ల రుణమాఫీ ఎలా చేస్తారు
- విజయసంకల్ప యాత్రలో ఈటెల రాజేందర్

మెదక్,ఫిబ్రవరి27 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.34 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని ఎలా సాధ్యమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మంగళవారం నాడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర మెదక్ చేరుకున్నది. ఈ యాత్రలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం జరగాల్సిందే... కానీ ఆటో డ్రైవర్లకు రేవంత్ ప్రభుత్వం ఇస్తామన్న రూ.12 వేల సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో మోదీ సర్కార్ ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.10 లక్షలు ఇస్తుందని వినియోగించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కేసీఆర్‌కు పట్టిన మిగతా 10లో..

## బిఆర్ఎస్‌ను బద్నాం చేసే క్రమంలో రైతు ప్రయోజానలకు దెబ్బ



- 1న చలో మేడిగడ్డకు బిఆర్ఎస్ పిలుపు
- కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం
- కాళేశ్వరం కొట్టుకుపోవాలన్నదే కాంగ్రెస్ నేతల ప్లాన్
- మరమ్మత్తులు చేయాల్సింది పోయి విమర్శలతో కాలయాపన
- తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరో మార్గం లేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి27 : కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప ÷-రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని మిగతా 10లో..

## మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం



- అమల్లోకి వచ్చిన గృహజ్యోతి, 500కే సిలిండర్ పథకాలు
- సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం
- సోనియా మాట ఇస్తే శిలాశాసనమన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి 27 : కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనకడుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్‌లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవేళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది మిగతా 10లో..

## తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్

హైదరాబాద్,ఫిబ్రవరి 27 : నేటనుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబందన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.



ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించ నున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లా ల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1, 521 మంది; ఫ్లయింగ్ స్కాడ్-75 మంది; సిట్టింగ్ స్కాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాను న్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు.

## త్వరలోనే మెగా డిఎస్సీ



- భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి
- రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచాం
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 10లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
28-02-2024


## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి




### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం పాత కలెక్టరేట్ మైదానం నుంచి ప్రగతి హాస్పిటల్ వరకు, తిరిగి అక్కడి నుంచి పాత కలెక్టరేట్ మైదానం వరకు 2కే వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఆర్థిక అక్షరాస్యత ఆవశ్యకతను గుర్తెరిగి, ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరుచుకోవాలని అన్నారు. తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ఈ దిశగా ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఆర్ బీ ఐ ద్వారా నిర్వహిస్తున్న అక్షరాస్యత వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బీ.ఐ డీజీఎం సూర్యకాంత దాస్, రీజినల్ మేనేజర్ శ్రీకాంత్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.నవీన్ కుమార్, ఎన్.డి.సి.సి బ్యాంకు సీఈఓ నాగ భూషణం, పీ ఐ బి అధికారి ధర్మా నాయక్, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, ఆయా బ్యాంకుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానుండడంతో పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నుండి మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం అవుతుండగా గురువారం నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వ హించనున్నారు. బుధవారం నుండి మార్చి 19వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తాగునీరు అందుబాటులో ఉంచారు. పట్టణంలో ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం నిర్వహించూ మొదటి సంవత్సరం పరీక్షకు మోడల్ స్కూల్ 289, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 322మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు. కాగా పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, క్యాలిక్ లేటర్లు, వాచెస్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, పరీక్ష ప్యాడ్, పెన్నులు, హాల్ టికెట్ తో మాత్రమే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. ఇన్విజిలేటర్లు, ఇతర పరీక్షల అధికారులకు సైతం ఇది వర్తిస్తుందని పరీక్ష నిర్వహణ అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు కనీసం అర్ధగంట ముందుగా చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్ పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలులో ఉంచారు. అదేవిధంగా సమీపంలోని జిరాక్స్ సెంటర్ లను పరీక్ష ముగిసే వరకు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా మోడల్ పాఠశాల పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ గా ఆ పాఠశాల ప్రిన్సిపల్ కేంద్రానికి జయకృష్ణారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ గా ఆ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య నియమితులయ్యారు. బుధవారం ఆయా పరీక్ష కేంద్రాలను అధికారులు పరిశీలించారు.





# ఆరోగ్యవంతమైన జీవితానికి పోషకాహారం తీసుకోవాలి

### ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పిల్లలు పోషకాహారం తీసుకొని రక్తహీనతకు గురి కాకుండా చూసుకోవాలని, లేకుంటే అనేక ఆరోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తుందని, సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితానికి పోషకాహారం ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ భాస్కర్ విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు సూచించినట్టుగా ఎటువంటి ఆహారంలో పోషక విలువలు ఉంటాయో విద్యార్థులు గ్రహించాలని ఆయన కోరారు. మంగళవారం గూపన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ వైద్యులు వైద్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. 8, 9, 10 తరగతి తరగతులు చదువుతున్న 55 మంది విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందించారు. అనంతరం ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ వైద్య సిబ్బంది వనజ, సుహాసిని, ప్రధానోపాధ్యాయురాలు ఏ. శకుంతలా దేవి, ఉపాధ్యాయులు జయసాగర్, మంజులత శ్రీరామ లక్ష్మణ్, ఘనపురం దేవేందర్, ఉ



మాదేవి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్,ఫిబ్రవరి27 : ఆల్ ఇండియా మజ్లిస్-ఏ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎం ఐఎం) అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఓ ఇంట ర్వ్యూలో పాల్గొని ప్రసంగించారు. పలు విష యాలను పంచుకున్నారు. బాబ్రీ మసీదు నుంచి రామమందిరం వరకు.. దేశ విభజన నుంచి ప్రస్తుత రాజకీయాల వరకు తన మనోగతాన్ని వివరించారు. పాకిస్తాన్‌తో సంబంధాల గురిం చి కూడా మాట్లాడారు. పొరుగువారితో మంచి సంబంధాలు ఉండాలంటూ వ్యాఖ్యానించారు. అప్పట్లోనే జిన్నా రెం డు- దేశాల సిద్ధాంతాన్ని తిరస్కరించా మన్నా రు. అంతేకాకుండా యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తున్నా మంటూ అసదుద్దీన్ ఓవైసీ చెప్పారు.

## మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా చంద్రశేఖర్ ఆజాద్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి

### కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సభలో పిడిఎస్యు, పివైఎల్ నాయకుల పిలుపు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పి. వై. ఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల కృష్ణ, పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారాపు రాజేశ్వర్ యువతకి విద్యార్థులకు పిలుపునిచ్చారు. కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రం పి డి ఎస్ యు, పి వై ఎల్ అధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని, తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, నేడు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, యూనివర్సిటీలను కాషాయికరిస్తున్నరని అన్నారు. ఉపాధి అవకాశాలు లేక దేశంలో కొన్ని కోట్ల మంది నిరుద్యోగులు తయారయ్యారని, బీజేపీ విద్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉపాధి అవకాశాల కోసం చంద్రశేఖర్ ఆజాద్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యూ,పి. వై.ఎల్ నాయకులు బండమీద నర్సన్న, భాస్కర్, మనోజ్, దేవిక, నిఖిల్, మోహన్, మురళి, సాయిలు పాల్గొన్నారు.

## ఆర్కేపి ఓసిపి ఉద్యోగుల ఔదార్యం

### సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అనారోగ్యంతో బాధపడుతూ, ఉన్న ఇల్లు కూలిపోయి, నిలువ నీడ లేకుండా బాధపడుతున్న గుజ్జ సుధాకర్ కుటుంబానికి సింగరేణి ఏరియాలోని ఆర్కెపి ఓసిపి ఉద్యోగులు అండగా నిలిచి, ఔదార్యం చాటారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కె 4 గడ్డ ప్రాంతంలో నివసించే గుజ్జ సుధాకర్ గత ఆరు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతుండగా, వారు నివసించే ఇల్లు సైతం ఇటీవల కూలిపోయింది. విషయం తెలుసుకున్న ఓసిపి అధికారులు, ఉద్యోగులు మానవతా దృక్పథంతో బుధవారం సుధాకర్ సతీమణి గుజ్జ మధునక్క కు 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం గోవిందరావు, మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి మహీంధర్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఏ ఆంజనేయులు, ఓసిపి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోవంగా శ్రీవారి కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడి పల్లిగ్రామ శివారులో గుత్ప ఎక్స్ రోడు వద్దగల శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ అపురూప వెంకటరశ్వ స్వామి దేవాలయం, పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భముగా, మంగళవారం, వేదపండితుల వేదమంత్రాలతో శ్రీ అపురూప వెంకటేశ్వరస్వామీ కళ్యాణం చూడముచ్చటగా, కనుల పండుగగా, వైభోవంగా ఘనంగా జరిగింది. ఉదయం 8 గంటలకు శాంతిపాఠం, వేదాది విన్నపములు, ద్వారతోరణ, ద్వాజకుంభ ఆరాధన, మూర్తికుంభ ఆరాధన, పంచసుక్త హోమం, పూర్ణహుతి, మధ్యానం 2 :00 లకు భూసమేత శ్రీవారి కళ్యాణం కనుల పండుగగా జరిగింది. సాయంత్రం 5-30 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర పారాయణం, యాగశాలార్చనలు, పూర్ణహుతి, గరుడవాహనము, నివేదన, బలిహరణ, నీరాజనం, జరిపించారు. ముందుగా శ్రీవారికి ఆనవాయితీగా మామిడిపల్లి విడిసి, పట్టువస్త్రాలతో గ్రామస్తులందరు కలిసి ఊరేగింపుగా దేవాలయ కళ్యాణ మండపానికి వచ్చి సమర్పించారు. కళ్యాణమహోత్సవంలో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలలే కాక, మహారాష్ట్ర సరిహదు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమములో ఆలయ కమిటి చైర్మెన్ అమృత లతరెడ్డి,కమిటీ సభ్యులు నెల్లుట్ల రమాదేవి, వి ప్రభాదేవి, చినమ్మ,తార చౌదరి, సుజాత,వసంత, నరేందర్ రెడ్డి,నరహరి, లలిత,మంజుల, కవిత,అరుంధతి,మంజుల స్థానిక తాజా మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, విడిసి సభ్యులు, వార్డు మెంబర్లు, యువతి యువకులు పాల్గొన్నారు. శ్రీవారి కళ్యాణ అనంతరం దేవాలయ కమిటీ శ్రీవారి ప్రసాదంగా అన్నదానం నిర్వహించారు.





# వరకట్నం వేధింపులకు యువతి బలి..!







### బర్త్ డే ముందు రోజే అనుమానాస్పద మృతి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

అదనపు వరకట్నం వేధింపులకు మరో యువతి బలైంది. మామ, అత్తలు, భర్త వేధింపులను తట్టుకోలేక శారీరకంగా, మానసికంగా కృంగిపోయిన మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబసభ్యుల వివరాల మేరకు... ఇల్లంద గ్రామానికి చెందిన బేతి అర్చన(30)కు వరంగల్ జిల్లా కొత్తవాడకు చెందిన కందగట్ల సందీప్(35)తో గత సంవత్సరం వివాహమైంది. పెళ్లి సమయంలో రూ.8లక్షల మేర కట్నకానుకలు ఇచ్చారు. ఐతే, తీసుకున్న కట్నం డబ్బులు సరిపోవని, ఇంకా డబ్బులు తీసుకు రావాలంటూ మామ కందగట్ల వెంకటయ్య, అత్తలు కందగట్ల విజయలక్ష్మి, కందగట్ల భాగ్యలక్ష్మి, భర్త సందీప్ తరచూ అర్చనను వేధించేవారని తల్లిదండ్రులు తెలిపారు. హైదరాబాద్ లో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సందీప్, అర్చనను అక్కడికి తీసుకువెళ్లినప్పుడు కూడా అదనపు కట్నం తేవాలంటూ హింసించేవాడని చెప్పారు. కొత్తవాడకు వచ్చినప్పుడల్లా డబ్బులు ఎప్పుడు తెస్తావంటూ ఇంటి బయట రోడ్డుమీద నిల్చోబెట్టి శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పెట్టేవారని ఆరోపించారు. అత్తింటి వేధింపులతో మానసికంగా కృంగిపోయిన అర్చన తీవ్ర అనారోగ్యం పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25న అదనపు కట్నం ఇస్తేనే అర్చనను ఇంట్లోకి రానిస్తామంటూ భర్త, మామ, అత్తలు బెదిరించడంతో 26వ తేదీన కూతురిని ఇంటికి తీసుకురాగా, అప్పటికే మానసికంగా తీవ్రంగా కృంగిపోయి ఆరోగ్యం క్షీణించిన అర్చన అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవ డంతో వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని తల్లిదండ్రులు బోరుమన్నారు. తమ కూతురి మృతికి కారణమైన వెంకటయ్య, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సందీప్ లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలంటూ వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, వర్ధన్నపేటలో పోస్టుమార్టం జరిపించి, కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

TIMES OF VARTHA (28-02-24)RR_times of varha main (13-2).qxd 2/28/2024 6:29 AM Page 3



# రెవెన్యూ శాఖను మరింతగా పటిష్టపరుస్తాం

**రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ**

**వీఆర్ఏలను సొంత జిల్లాకు తిరిగి పోస్టింగ్ కల్పించేలా కృషి చేస్తాం**

**రెవెన్యూ ఉద్యోగులు అంకితభావంతో పనిచేసే ప్రభుత్వానికి పేరు తేవాలి**

**రెవెన్యూ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో క్రియాశీలక పాత్ర పోషిస్తూ నిరంతరం ప్రజల సేవలో నిమగ్నమై ఉండే రెవెన్యూ శాఖను మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో అట్టహాసంగా జరిగింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్. రమన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోధన్ శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత తదితరులు హాజరై డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి మాట్లాడుతూ., రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రితో పాటు సంబంధిత రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాలకు బదిలీ అయిన వీఆర్ఏ లను సొంత జిల్లాకు తిరిగి పోస్టింగ్ కల్పించేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇతర శాఖలలో నియమించబడిన వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలో సర్దుబాటు చేసేలా ముఖ్యమంత్రిని కోరుతామని తెలిపారు. ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకెళ్తుందని అన్నారు. అందులోనూ అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు సైతం అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని సూచించారు.ంవెన్యూ శాఖ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం.. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ., జిల్లా యంత్రాంగం ద్వారా అమలు చేసే కార్యక్రమాలలో రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ఏ కార్యక్రమమైనా సమర్థవంతంగా అమలు జరగాలంటే రెవెన్యూ శాఖ తోడ్పాటు అవసరం అవుతుందని, అందుకే జిల్లా పాలనాధికారులు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో రెవెన్యూ ఉద్యోగులను భాగస్వామ్యం చేస్తారని చెప్పారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలలో తమ పరిధిలో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులైన కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వేణు, శ్రీనివాసరావు, నాగార్జున, ప్రభు, శ్రీధర్, శశి తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా ఇందూర్ పాఠశాల వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలోని ఆచన్ పల్లి లో గల ఇందూర్ మోడల్ పాఠశాల 22వ వార్షికోత్సవ వేడుకలను కన్నుల పండువగా, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ లక్ష్మీ మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని, మంచి నడవడిక నేర్పాలని సూచించారు. పిల్లలకు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు.క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఇందూర్ విద్యాసంస్థల కరెస్పాండంట్ కొడాలి కిషోర్ ను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం సంస్థ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని భవిష్యత్తులో పెను సవాళ్ళను ఎదుర్కొనేందుకు వీలుగా ధీటుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగ్ నాథ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అమర్ నాథ్ రావు, నర్సింహ రాజు, మర్రి ప్రవీణ్, బసవేశ్వర రావు, శ్రీనివాస్ రావు, నర్సింహా రెడ్డి, సూర్యనారాయణ, లావణ్య లక్ష్మి, పాఠశాల డైరెక్టర్ క్రిష్ణారావు, ప్రధానోపాధ్యాయులు కె.యస్ రామారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జి స్వాతి, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బి యస్పీ మండల అధ్యక్షులుగా మేకల ఉపేందర్ యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె బి యస్ పి అధ్యక్షులు గా మేకల ఉపేందర్ యాదవ్ నీ నియమించినట్లు బి యస్ పి జిల్లా అధ్యక్షులు కొండ భీమయ్య గౌడ్ చెప్పారు మంగళ వారం మండల పరిధిలోని నాగయ్య గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధి కారమే లక్ష్యంగా పని చేసి తెలంగాణ రాష్ట్రం లో మన మెంతో మాకు అంత వాటా దక్కే వరకు విశ్రమించకుండ రాజ్యాది కారం తో సకల అవకాశాలు దక్కుతాయని తెలిపారు కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రం కాకుల గద్ద ల పాలు కాకుండా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే లక్ష్యం కోసం కష్ట పడి పని చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా బి యస్ పి కోషాధి కారి పాత కోట్ల శ్రీనివాస్ . నియోజక వర్గ అధ్యక్షులు మాతంగి యేసు బాబు మోతె మండల బి యస్ పి అధ్యక్షులు మేకల ఉపేందర్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు

# మానసిక ఆరోగ్య పై విద్యార్థులకు అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మానసిక ఆరోగ్య అవగాహనా సదస్సు నిర్వహించారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు వీరబ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్త్యమానికి మానసిక వైద్య నిపుణులు డా.జీ.రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నుద్దేశించి మానసిక సమస్యల పై, పరీక్షా కాలంలో ఒత్తిడిని అధిగమించడం పై అవగాహన కల్పించారన్నారు. రోజు వారీ దినచర్య, పరీక్షా ప్రణాళికను అగుణంగా చదువుకోవటంలో మార్పులు, పరీక్షా సమయంలో ఒత్తిడి కి గురికావడం, పరీక్షల్లో ఫెయిల్ అయ్యినప్పుడు ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు అధిగమించాల్సిన తీరు, ఒంటరితనం లేకుండా ఉండటానికి, భ్రమల్లో గడపకుండా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం లాంటి విషయాలపై కూలంకుషంగా గా వివరించారన్నారు.అంతే గాకుండా మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం చాలా ముఖ్యమని, మానసిక సమస్యలు ఎదురుకోకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించడం, అవసరమయ్యే కౌన్సిలింగ్ తీసుకోవాలని, వారికి గానీ, వారి స్నేహితులకు గానీ మానసిక సమస్యలైన నిద్రలేమి, మతిమరుపు, ఓ సి డి, అధిక ఒత్తిడి, అతి కోపం, నిరాశ, నిస్పృహ, ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు రావడం, ఫిట్స్ లాంటివి ఎదురైతే వెంటనే పాఠశాలలోని తరగతి ఉపాధ్యాయుడు కి కలవడం లేదా దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వెళ్ళడం చేయాలని సూచించారు.ప్రతి రోజూ యోగా, మెడిటేషన్, ఆటలు ఆడటం లాంటివి చేయడం ద్వారా ప్రశాంతమైన మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండవచ్చునని తెలిపారు. అంతకు ముందు జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త డా.వి.రాహుల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని అవసరమయ్యే వ్యాధిగ్రస్తులకు చికిత్స తో పాటు కౌన్సిలింగ్ ఉంటుందని, విద్యార్థులు మొహమాటం లేకుండా వారికి మానసిక సమస్యలు తలెత్తితే నేరుగా వైద్యులను సంప్రదించాలని, లేదా మానసిక ఆరోగ్య కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ 14416 ని సంప్రదించవచ్చునితెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్నలత, శ్రీపాద, పవన్ కుమార్, శ్రీదేవి విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, నవగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవము



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో నూతన మండపంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ వేడుకల కార్యక్రమం నేటి నుండి నిర్వహించడం జరుగుతుందని దేవాదాయ, ధర్మాధాయ శాఖ అధికారులు తెలిపారు. బుధ,గురువారల్లో చేపట్టే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులు పేర్కొన్నారు.

## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు కట్ల శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారికి సేవలు అందిస్తున్నామని, ఇక ముందు సైతం అందిస్తామని ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ పట్టణ నూతన అధ్యక్షునిగా కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గాజుల శంకర్, కోశాధికారిగా ఏ లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంద తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతల పోశం, జనార్ధన్, సాంబమూర్తి, ప్రచార కార్యదర్శులుగా నాగిరెడ్డి, వెంకటేష్, మతిన్ ఖాన్, సంయుక్త కార్యదర్శులు గా కొక్కుల రమేష్, గోన సత్యం, చక్రపాణి, కార్యదర్శులుగా ఆర్ రాజేశం, ఆంజనేయులు, పుల్లా రమేష్, రాజు, శ్రీనివాస్, తిరుపతి లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడి తాండాలో సేవాలాల్ జయంతి ఉత్సవ వేడుకలు

**హాజరైన ఎమ్మెల్లే, జెడ్పి చైర్మెన్.**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.


మాక్లూర్ మండల కల్లెడి తాండా లో,మంగళవారం బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతిని కల్లడి బంజారాలతో, మండల బంజారాలు అందరు కలిసి ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్మూర్ ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భముగా జెడ్పి ఛైర్మెన్ మాట్లాడుతూ, బంజారాలఆరాధ్యదైవం, సంత్ సేవాలాల్ గతంలోబంజారాలు దుర్గామాతకు మేకలను బలిస్తే, జీవహింస చేయరాదని, ఒకవేళ బలితప్పదని అనుకుంటే నా తల నరుకుకొని బలినవుతానని, తల నరుక్కున్నడాని, దీనివలన భవానిమాత ప్రత్యేక్షమైయిందని, అప్పడినుండి భవాని భక్తుడై, బంజారాలు భక్తి మార్గంలో నడవాలని, తోటి మానవులతో ప్రేమ భావనలతో యుండాలని తెలిపిన వ్యక్తి సంత్ సేవాలాల్ అని అన్నారు. అలాగే తండావాసులంతా రాజకీయాలకు అతీతంగా యుండి తాండాల అభివృద్ధికి తోడ్పాడాలని అన్నారు.సేవాలాల్ మహారాజ్ గుడి ప్రహరీ గోడకు రెండు లక్షల రూపాయలు మంజూరు అయ్యేవిధంగా ప్రొసిడింగ్ తయారు చేసి, పైబాధికారులకు పంపుతామని అన్నారు. ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ,మేము రాజకీయనాయకులం,ఒక్కరం ఒక్కొక పార్టీనుండి పోటిచేసి, పోటీపడి ఓడిన,గెలిసిన పండుగ పబ్బాలకు కలిసిమెలిసి యుంటామని మేమంతా ఒకటేనని మెలుగుతామని అన్నారు.అలాగే ప్రజలంత రాజకీయాలు ప్రక్కనబెట్టి కలిసుండాలని, ఎన్నికలప్పుడే రాజకీయం, తర్వాత ప్రజలు ఏకమై యుండాలని అన్నారు.తాండల అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు ఎల్లవుడు యుంటాయని అన్నారు.కార్యక్రమములో వీరితోపాటు మాక్లూర్ మండల ఎం ఆర్ ఒ షబ్బీర్, ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి. ఆలూర్ మండల ఎం ఆర్ ఒ, మరియు ఆర్ ఐ మాజీ జెడీపీటీసీ లతా పీర్సింగ్, కార్పొరేటర్ 2 రాయిసింగ్,ఆల్ ఇండియా బంజారా సేవాసంగా మండలశాఖ అధ్యక్షులు గణపతి, ప్రధాన కార్యదర్శి సవాయ్ రామ్, మాజి ఎం ఆర్ ఒ గోపి నాయక్ , తాండాలా మాజీ సర్పంచులు, కల్లడి మాజీ సర్పంచ్ లావణ్యప్రసాద్ గౌడ్, బంజారాల నాయకులు, మహిళలు యువతి, యువకులు పాల్గొన్నారు.

## సాలూర మండల కేంద్రంలో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న నాలుగు ఇళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి ప్రయత్నించారు. నాలుగు ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి చొరబడ్డారు. నాలుగు ఇళ్లలో ఏమీ దొరకకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. ఇందులో రెండు ఇండ్లు ఖాళీ ఉండగా మరో రెండు ఇళ్లలోని ఒక ఇంట్లో బీరువాను తెరిచి అందులోని బట్టలను చిందర వందరంగా పడేశారు. బీరువాలో సైతం డబ్బులు బంగారం వంటివి ఏమి కనిపించకపోవడంతో నిరాశతో వెళ్ళిపోయారు.

## దారులకు అడ్డంగా ఇనుప కంచెలు అడ్డు తొలగించాలని



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె మండల కేంద్రం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు దారిని పూర్తిగా బంధు చేసి సమీపం లో ఉన్న ఇండ్ల కు అడ్డంగా ఇనుప కంచెలు నాటుతున్నారని ఇరు కుటుంబాలకు చెందిన వారు నిత్యం ఘర్షణ వాతావరణం తో కొట్టు మిట్టాడుతున్నది మండల కేంద్రం లోని 1997 వ సంవత్సరం లో నిరుపేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చినప్పటికీ సుమారు ముప్పై సంవ్సరాలుగా ఇంటి నిర్మాణం చేయక పొవడం తో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు దారిని కలుపుతూ రెవిన్యూ అధికారులు డబుల్ బెడ్ రూమ్ కు అప్పగించడం తో సరి పడ స్థలం లేకపోవడం కొంత మేరకు ఇండ్లు కట్టిన కొంత స్థలం హద్దులు పెట్టిన ప్పటికి పభుత్వం హద్దులు చెరిపి ఎవరికి వారే ఇష్టాను సారంగా ఇనుప కంచెలు కట్టి దారి లేకుండా చేస్తున్నారని గ్రామ ప్రజలు చర్చించు కొంటున్నారు రెవిన్యూ అధికారులు స్పందించి నిత్యం ఘర్షణ పడుతున్న వ్యక్తులు కబ్జా చేస్తున్న కబ్జా దారుల నుంచి ప్రభుత్వ భూమి నీ కాపాడాలని కోరుతూన్నారు..

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు....



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరే వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది.గత కొన్ని రోజులుగా పార్టీలో చేరడానికి పలువురు ఉత్సాహం చూపిస్తున్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, సాలూర సొసైటీ చైర్మన్ జనార్ధన్ ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో బోధన్ మండలం కల్దుర్కి సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ శరత్, రాజా గౌడ్, సిద్ధాపూర్ మాజీ సర్పంచ్ అశోక్ పటేల్ లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నాయకులు నాగేశ్వర్ రావు, సురేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (28-02-24)RR_times of varha main (13-2).qxd 2/28/2024 6:29 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 28-02-2024



# సోనియా శంకర్ ఫౌండేషన్ కు రుణపడి ఉంటాం



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్, ( టైలరింగ్ ) మగ్గం వర్క్ ను గత కొన్ని సంవత్సరాలుగా నేర్పిస్తున్నారు. మంగళవారం ఎన్జీవోఎస్ డే సందర్భంగా వారిని వీరి వద్ద శిక్షణ తీసుకుంటున్న మహిళలు సోనియా శంకర్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ భాలే రావ్, వైస్ చైర్మన్ సోనియా భాలేరావు లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలు మాట్లాడుతూ పని చేయాలని సంకల్పం ఉన్న, నేర్పేవారు కావాలని, డబ్బులు ఇచ్చిన సరిగా పని నేర్పని ఈ రోజుల్లో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగానే మాకు టైలరింగ్, మగ్గం వర్క్ నేర్పడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సోనియా శంకర్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ భలే రావ్, వైస్ చైర్మన్ సోనియా భాలేరావు లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్, వేరే కాలనీలకు చెందిన 150 మంది మహిళలకు కుట్టు మిషన్లో శిక్షణ తీసుకున్నామని, దీని ద్వారా తాము స్వయం ఉపాధి పొందుతున్నామన్నారు. మా కుటుంబం గడవడానికి మాకు టైలరింగ్, మగ్గం వర్క్ ను నేర్పిస్తున్న సోనియా శంకర్ ఫౌండేషన్ ను జీవితంలో గుర్తుంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సోనియా శంకర్ ఫౌండేషన్ వద్ద టైలరింగ్, మగ్గం వర్క్ నేర్చుకుంటున్న , నేర్చుకున్న మహిళలు పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న కారు.. వికసిస్తున్న కమలం

## ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో పార్టీలో చేరికలు

## పార్టీ కండువాతో ఆహ్వానించిన అర్బన్

## ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ పరిధిలో కారు పార్టీ ఖాళీ అవుతూ కమలం పార్టీ దిశగా అడుగులు వేస్తున్నారు. తాజాగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో అర్బన్ పరిధిలోని 17, 37 డివిజన్ కు చెందిన మున్సిపల్ కార్పొరేటర్లు సవిత రాజు, ముత్యాలు, మాజీ బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సాయిరాం లను ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా బిజెపి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు బిఆర్ఎస్ బానిస సంకెళ్లు తెంచుకొని నరేంద్రమోడీ నాయకత్వంలో వికసిస్తున్న భారతదేశం దేశ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని అన్నారు. దేశం మొత్తం రామ నామ జపం ఏవిదంగా అయితే జరుగుతుందో, ఆ బాల రాముని ప్రతిష్ట చేసిన మోడీ పేరు కూడా దేశ ప్రజలందరూ జపం చేస్తున్నారని, కేంద్రంలో మరో సారి మోడీ సర్కార్ కోసం దేశ ప్రజలందరూ రామున్ని వేడుకుంటున్నారని, కేంద్రంలో మన ఇందూర్ లో ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా మరో సారి ఎగరడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఒక్క అవినీతి మచ్చలేని నాయకుడిగా సూపరిపాలన అందిస్తున్న మోడీ, అలాగే బిజెపి కేంద్ర నాయకత్వం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి ఈ రోజు దేశమే కాదు ప్రపంచం మొత్తం మోడీ వైపు, భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. అటువంటి పార్టీ, మోడీకి ఆకార్షితులై ఈ రోజు బిజెపి లో చేరిన వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉప అధ్యక్షుదు. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక కొత్త బస్టాండ్ నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు కొనసాగిన 2 కె నడకను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఇట్టి 2 కె నడకలో వివిధ బ్యాంకు ఉద్యోగులు, ఎన్.సి.సి., ఎం.యస్.యస్. విద్యార్థులు, పోలీసులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ స్టేడియం ఆవరణలో కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా ఆర్థికంగా అభివృధి చెందుటకు ఆస్కారం ఉంటుందన్నారు. అదేవిధంగా బ్యాంకులు కల్పిస్తున్న వివిధ పొదుపు పథకాలు, చక్రవడ్డీ, రుణ సౌకర్యాలు, బ్యాంకు సేవలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్ (ఆర్థిక నేరాల) బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపట్ల అవగాహనా పెంపొందించుకోవాలన్నారు. ఈ దిశగా ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్ సుధీర్, జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్లు కమిటీ కన్వీనర్ రవి కుమార్, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేశ్వర్లు, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, తెలంగాణా గ్రామీణ బ్యాంక్, డిసిసిబి, ఆర్థిక అక్షరాస్యత కో ఆర్డినేటర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలియోపై విజయానికి తోడ్పడండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రపంచంలోని కొన్ని దేశాలు నేటికీ పోలియోతో బాధపడుతున్నాయని, దేశంలో పోలియో మరల విజృంభించే అవకాశం ఉందని, దేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చేందుకు పోలియోపై విజయం సాధించడంలో ప్రతి ఒక్కరు దేశానికి తోడ్పడాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్, డాక్టర్ మానస లు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ఎంపిఓ బి బీరయ్య, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, క్యాతనపల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళి కృష్ణ, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ మానస లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని, పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మార్చి 3 పల్స్ పోలియో దినోత్సవ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3 నుండి 5 వరకు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో 0-5 సంవత్సరాల లోపు కు 5997 మంది పిల్లలు ఉన్నారని, అందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3న పట్టణంలో ఏర్పాటు చేసిన 36 బూత్ లు,3 ట్రాన్సిట్ పాయింట్లు (బస్టాండ్, రైల్వే స్టేషన్లో), అదేవిధంగా మొబైల్ టీంల ద్వారా ఇటుక బట్టీలోని పిల్లలకు, గృహ నిర్మాణ కార్మికులు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని, మిగిలిన రెండు, మూడు రోజులలో ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి, మొదటి రోజు పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోయిన పిల్లలకు వేస్తారని తెలిపారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులందరూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ గంగాధర్,సిఓ సురేఖ,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు,మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నాడు తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో బాన్సువాడ కార్మిక శాఖసహాయ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి కి ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు చేసిన పోరాటం ఫలితంగా 2009.లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమ్యూనిస్టుల మద్దతుతో తెలంగాణ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు అయిందని ఆయన తెలిపారు.ఆనాటి నుంచి నేటి వరకులేబర్ కార్డు కలిగిన వారు ఆర్థిక ప్రయోజనాల కొరకు ఏఐటీయూసీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులు జమ చేసుకున్న డబ్బులనువెల్ఫేర్ బోర్డు నుండి ఇతర శాఖలకు మళ్ళించిందని కార్మికులకు తీవ్రమైన నష్టం గత ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రజా పాలన నూతన ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం డెలివరీకి ఇస్తున్న 30 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలకు పెంచాలని,, కూతురు పెళ్లికి ప్రస్తుతం ఇస్తున్న 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచాలని, మరియు సహజ మరణం కు ప్రస్తుతం ఇస్తున్న లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుని అంత్యక్రియలకు ప్రస్తుతం ఇస్తున్న 30.వేల రూపాయలనుండి 50 వేల రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకే ఖర్చు చేయాలని ఆయన తెలిపారు. కార్మికుల ఆర్థిక ప్రయోజనాల కొరకు సమస్యల పరిష్కారం కొరకుజిల్లా స్థాయిలో స్టీరింగ్ కమిటీలను వేయాలని ఆయన తెలిపారు. లేబర్ కార్డు కొరకు 60 సంవత్సరాలు ఉన్న పరిమితిని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ ఇవ్వాలని తెలిపారు. ఈ ధర్నాలో చేన్నంగారి సురేష్, కమ్మరి రాములు, లక్ష్మణ్, సాయిలు, గంగామణి, కవిత,మల్లేష్, సాయిబాబు, తదితరులు, పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామం ఒడ్డెర కాలానిలో సీసీ రోడ్డుపనులకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పూజ చేశారు.జి ఆర్ ఈ ఎస్ నిధులు 4 లక్షలతో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో ఈయనతోపాటు బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ నాయక్ జిల్ల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి జిల్ల కార్యదర్శి గంగోని సంతోస్, వినోద్,మండల ఉపాధ్యక్షులు రాజేందర్ బాలు ప్రదీప్ కందిసాయిలు రాములు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జన్కంపేట్ గ్రామ శివారులో ఓ గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైంది.ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామశివారులోని మా తెలంగాణ మిర్చి మిల్ కి ఎదురుగా ఓ వ్యక్తి శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసు పత్రిలోని మార్చురీకి తరలించారు.మృతుడు 65నుండి 70సంవత్సరాల వయస్సు ఉంటుందని సదరు వ్యక్తిని గుర్తిస్తే ఎడపల్లి పోలీసులకు తెలపాలన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండలంలోని అంతంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను మండల అభివృద్ధి అధికారి సంతోష్ రెడ్డి పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు వస్తున్న కూలీల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆదేశించారు. పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీ ఓ రాధిక. టి ఏ .రాజు ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్. ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల సంఘం సేవలు భేష్

## అసోసియేషన్ చేస్తున్న సేవలకు తనవంతు

## బాధ్యతగా లక్ష రూపాయల విరాళం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి వివిధ వర్గాల వారికి అందిస్తున్న సేవలు ఎంతో భేషుగ్గా ఉన్నాయని శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసించారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు వారు వైద్య విద్యను అభ్యసించేందుకు రెవెన్యూ అసోసియేషన్ తోడ్పాటును అందిస్తున్న విషయాన్ని ప్రస్తావించిన మహేష్ కుమార్ గౌడ్ వారికి తనవంతుగా కూడా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం బాధ్యులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులైన కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వేణు, శ్రీనివాసరావు, నాగార్జున, ప్రభు, శ్రీధర్, శశి తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి మండలం జర్నలిస్టుల నూతన కార్యవర్గం



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని తాడ్వాయి మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యావర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కృష్ణ చైతన్య గౌడ్, ఉపాధ్యక్షులుగా గాడ్ల మల్లేశం, కామనీ సునీల్, ప్రధాన కార్యదర్శి గా కందాడి ప్రవీణ్ రెడ్డి, కార్యదర్శి, నడిపి రాజ్ కుమార్,కోశాధికారిగా సంగేపు మురళి, ప్రధాన సలహాదారులుగా నవీన్ రావు, సాయిబాబా, నరేష్ ను నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
28-02-2024
5

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా ఇంటర్ విద్య శాఖ**

**జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాలు**

**హాజరవుతున్న 35,346 మంది విద్యార్థులు**

**వివరాలు వెల్లడించిన డిఐఈఓ రఘురాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం రానున్నాయి. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల - 2024 నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యార్థి రఘురాజ్ తెలియజేశారు. ఫిబ్రవరి 28వ నుంచి మార్చి 19వ తేదీ వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలియజేశారు. 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 2 ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, 2 సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలు, 6 మోడల్ జూనియర్ కళాశాలలు, 2 మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, ఒక బీసీ సంక్షమ జూనియర్ కళాశాల, 26 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ఒక ప్రభుత్వ ఉన్నత పాటశాల, ఒక ప్రైవేట్ పాఠశాల పరీక్షల కేంద్రాలుగా నిర్వహణ కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 35,346 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ఇంటర్ విద్య అధికారి తెలిపారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 14,965 మంది, 2,399 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కానున్నారని అన్నారు. రెండవ సంవత్సరం రెగ్యులర్ జనరల్ విద్యార్థులు13,986 మంది, ప్రైవేట్ 1,804 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం ఒకేషనల్ రెగ్యులర్ 1,999 మంది విద్యార్థులు, ప్రైవేట్ 193 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలిపారు. మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 17,364 కాగా రెండవ సంవత్సరం విద్యార్థులు 17,982 మంది ఉన్నారని తెలిపారు.నిమిషం ఆలస్యమైన అనుమతి ఉండదు..నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోకి విద్యార్థులకు అనుమతి ఉండదని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు. ఉదయం 8.30 గంటల వరకు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ లను, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇతర ఏ పత్రాలను, కాగితాలను కూడా అనుమతించబోమని అన్నారు. పరీక్షల నిర్వహణ లో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంట్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు టి.ఎస్. ఆర్టీసి బస్సులు నడపడానికి ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏ. ఎన్. ఏం. తో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. అలాగే పరీక్ష పూర్తైన తర్వాత జవాబు పత్రాల బెండల్ లను పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వాటిని జిల్లా కేంద్రం లోని డి.ఆర్.డి. సి. కేంద్రానికి తరలించే ఏర్పాట్లు పోస్ట్ ఆఫీసుల ద్వారా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాల్ ప్రాక్టీస్ నివారణకు మూడు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణ పర్యవేక్షిస్తారని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందంలో రెవెన్యూ అధికారి, పోలీస్ అధికారితో పాటు ఒక సీనియర్ అధ్యాపకుడు ఉంటారని తెలిపారు. ఏ సమస్య ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు జిల్లా కేంద్రంలోనీ ఇంటర్ విద్యా కార్యాలయంలో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రజీయుద్ధిన్ ఆస్లామ్, దేవరామ్ లు అందుబాటులో ఉంటారని అన్నారు. విద్యార్థులు ఎలాంటి పుకార్లు నమ్మరాదు..పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని విద్యార్థులు ఎలాంటి పుకార్లు నమ్మవద్దని సూచించారు. పరీక్ష రాసే సమయంలో విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కారాదని అన్నారు. బాగా చదివి ప్రతి ప్రశ్న కు సమాధానం రాయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా కూడా హాల్ టిక్కెట్లు హాల్ టికెట్ ల పంపిణీ విషయంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకపోయినా ఆన్లైన్ ద్వారా కూడా డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు. ఈ హాల్ టికెట్ పైన ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదని అన్నారు. టి.ఎస్. బీ . ఐ.ఈ ఆన్లైన్ లో విద్యార్థులు హాల్ టికెట్ లు పొందవచ్చన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు, మందుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని లింగంపేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లో తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం అనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు తో బాధపడకుండా ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని భోజన సమయంలో పరిశుభ్రత గురించి సూచించారు.ఆహారంలో తాజా కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు, మాంసకృత్తులతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు.రక్తహీనత ఉన్న విద్యార్థులను రక్త పరీక్ష ద్వారా గుర్తించి ఉచితంగా ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందజేశారు. పోషక ఆహారం గురించి, రక్తహీనత వల్ల కలిగే నష్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి వెంకట రాములు, ఆర్ బి ఎస్ కే డాక్టర్లు నిక్కత్, డాక్టర్ క్రాంతి కుమార్, ఫార్మసిస్ట్ ఉమారాణి, ఏఎన్ఎం స్వప్న ,అధ్యాపకులు సబహసుల్తానా, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే అభిమానులు పాదయాత్ర

**- మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాష**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ తరపున గెలుపొందిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే అభిమానులు సీనియర్ కార్యకర్త కొనరావుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా తో పాటు మంగపల్లి శోభన్ బాబు,తాళ్లపల్లి ప్రభాకర్,మంగళవారం వేములవాడ నుండి కామారెడ్డి జిల్లా బడా పహాడ్ దర్గా వద్దకు బయలు దేరారు.పాదయాత్రలో భాగంగా మార్గమధ్యలో రామారెడ్డి మండలం కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు,అభిమానులు వారిని ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొనరావుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ షేక్ పాషా మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపొందిన సందర్భంగా పవిత్రమైన దర్గా బడాపహాడ్ కు పాదయాత్రతో వస్తామని మొక్కులు చెల్లించుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాయణం మండల సీనియర్ కార్యకర్తలు ఫారుక్, రాహుఫ్,నామాల లింబాద్రి,బిపేట నర్సింలు,వడ్ల లక్ష్మి రాజ్యం,పిప్పరి గణేష్,అజ్జాన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో ముందుకు సాగాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బ్రిటిష్ పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతో మంది మహానుభావులు అలుపెరుగని పోరాటం చేశారని, ఎంతోమంది తమ ప్రాణాలను సైతం తృణపాయంగా అర్పించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్పంచుకున్నారని, అటువంటి మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి సెక్యూరిటీ గార్డ్ రాజేష్ పిహ్వాల్, ఆయన సతీమణి రాణి పిహ్వాల్ లు పిలుపునిచ్చారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ అజాద్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం తో కలిసి అజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎందరో వీరుల బలిదానం ఫలితమే నేటి మన స్వతంత్ర భారతదేశమని, దేశ స్వాతంత్ర్యోద్యమంలో సాయుధ పోరాటం చేసి, చిన్న వయసులోనే అమరుడైన గొప్ప వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని, ఆయన పోరాట పటిమను కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి, తెల్ల దొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ అని తెలిపారు. దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనదని నమ్మి, మహాత్మాగాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొని, పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారని, సహాయ నిరాకరణోద్యమం ఆజాద్లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపిందని వివరించారు. ఎలాగైనా సరే దేశాన్ని బ్రిటీష్ కబంధ హస్తాల నుండి విడిపించాల్సిందేనని బలంగా నిశ్చయించుకుని, హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ను స్థాపించి, సాయుధ పోరాటాన్ని జరిపి, చివరికి తన చావు శత్రువుల చేతుల కాదు, తన చేతుల్లో ఉందని తన రివర్వల్ తో తానే కాల్చుకొని, తన పోరాట పటిమను చాటాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జానకంపేట్ గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డిపిఓ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,పన్నుల వసూళ్లపై ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ సూచించారు. మంగళవారం ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించిన ఆయన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం వహించ రాదని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు.మేజర్ గ్రామపంచాయతీ అయిన జాన్కంపేట్ గ్రామానికి ఒక్క ట్రాక్టర్ ఉండడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు పెద్ద గ్రామమైన జానకంపేట గ్రామానికి రెండు ట్రాక్టర్లతో పనులు నిర్వహించడం వల్ల సులువుగా పనులు పూర్తయితాయని తెలిపారు.దీనికి పంచాయతీ సెక్రటరీ ప్రేమ్ దాస్ సమాధానమిస్తూ గ్రామపంచాయతీ మేజర్ అయినా తమ గ్రామానికి నిధులు సరిగా రావడం లేదని దీనివల్ల నిర్వహణ కష్టంగా మారుతుందని ఒక్క ట్రాక్టర్ ను మాత్రమే నిర్వహిస్తున్నామన్నారు. డిపిఓ వెంట డీఎల్పీఓ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల జోలికి వెల్లొద్దు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివ నగర్ మండల సమాఖ్య సమావేశంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ప్రజలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు అంశాల పై సమావేశంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్ మాట్లాడుతూ ఒకప్పుడు పట్టణాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని, సామజిక మాధ్యమాలు నేటి పరిస్థితులలో వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ ఆనందం వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే దైర్యంగా ఎదుర్కోవాలని అని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు. అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయి. సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు డి శోభ, ఏపీఎం రాజారెడ్డి, సంస్థ ప్రతినిదులు ఆర్ల విఠల్ రావు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సీసీలు ఆంజనేయులు,నరేందర్,లింగం,పర్యవేక్షణ సమాఖ్య సిబ్బంది లత తదితరులు పాల్గొన్నారు

## పభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం

ఎమ్మెల్సీ దేశిపతి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి27 : ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు పార్టీ కూడా పటిష్టంగా ఉండాలి. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను అంచనా వేసుకొని ముందుకు వెళ్దామని, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ నియోజక వర్గస్థాయి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో బోయినపల్లి వినోద్ కుమార్తో కలిసి పాల్గొన్నారు.అనంతరం దేశపతి మాట్లాడుతూ..ప్రజలు బీఆర్ఎస్ను వద్దనుకోలేదు. 39 సీట్లతో చరిత్రలో ఇంత పెద్ద బలమైన ప్రతిపక్షం ఎప్పుడు కూడా లేదన్నారు.

## ఎంపీ ఎన్నికల అధికాలకు జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డేటా బేస్ రూపొందించుటకు ఉపాధ్యాయులు ఎపిక్ నెంబర్లను అందించవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. మంగళవారం డీఈఓ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మాట్లాడుతూ ఓటరు ఐ డి ఎపిక్ నెంబర్ ఇవ్వడంవల్ల ఎన్ని బ్యాలెట్ పేపర్లు ముద్రించాలో లెక్కించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ పేపర్ లను పంపుటకు వీలుంటుందని అన్నారు. పాఠశాలలో ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్ హాజరవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఇక నుండి పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయుటకు మండల వారీగా సీనియర్ అధికారులను నియమిస్తున్నామని అన్నారు. సెలవులు అవసరమైతే ముందస్తు అనుమతి తీసుకొని వెళ్లాలని, సీనియర్ అధికారుల ఆకస్మిక తనిఖీలో ఉపాధ్యాయులు గైర్ హాజరు ఉన్నట్లు గుర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి 18 నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని, సజావుగా, సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఇందుకు నియమించిన చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ జూమ్ సమావేశంలో డీఈఓ రాజు, ఎంఈఓ లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అతిధి అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామారెడ్డి నందు ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్ట్ ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి.రాధిక తెలిపారు.కళాశాల లో ఇంగ్లీష్, కామర్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్స్ లో అతిథి అధ్యాపక పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి. అర్హత, అనుభవం కలిగిన అభ్యర్థులు మార్చ్ 2వ తేదీ లోపు కళాశాల కు వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు మార్చ్ 5వ తేదీన ఇంటర్వ్యూ, డెమోలు నిర్వహించి, ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
28-02-2024
6

## మండల కేంద్రంలో ఉచిత వైద్య సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



జిల్లాలోని బీబీపేట మండల కేంద్రంలో మంగళవారం వాసవి క్లబ్ "వారాహి" ఆక్యుపంక్చర్, న్యాచురోపతి , సరూర్నగర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఇందులో దాదాపు 170 మంది వారి వారి జబ్బులకు గాను పరీక్షలు చేయించుకున్నారు. క్యాంపును పెద్ది వీణ హైదరాబాద్ వారు నిర్వహించారు. వారికి వాసవి క్లబ్ బిబిపేట మండల కేంద్రంలోని వాసవి క్లబ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఈ కేవైసీ ప్రతి ఒక్కరు చేసుకోవాలి


టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని బిక్కనూర్ ఎమ్మార్వో శివ ప్రసాద్ తెలిపారు. ఈనెల 29 వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని సూచించారు. వచ్చేనెల నుంచి ఈ కేవైసీ చేసుకొని వారికి రేషన్ బియ్యం పంపిణీ జరగదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో సినీ నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ యన్ టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తదితరులు ,పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ గాల్ రెడ్డి అన్నారు. భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సింగరేణి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహిం చిన పాఠశాల 49వ వార్షికోత్సవ వేడుకలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం ఏ మనోహర్, సింగరేణి సేవాసమితి ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్, ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు హాజరై, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. సింగరేణి కార్మికుల తో పాటు చుట్టుపక్కల గ్రామాల పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించేందుకు సింగరేణి యాజమాన్యం పాఠశాలను నెలకొల్పి నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పాఠశాల విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి, జీవితంలో పైకి ఎదిగి సింగరేణి సంస్థకు పట్టణానికి, పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎంతో ఘనత చరిత్ర కలిగిన పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదేవిధంగా ముందుకు సాగుతూ, మరింత మంది విద్యార్థులకు దారి చూపించి, వారిని ప్రయోజకులు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను అందుబాటులో తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పంచాయతీ, మున్సిపల్ అధికారులు, నీటిపారుదల ఇంజనీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో అదనపు కలెక్టర్ వేసవిలో వచ్చే త్రాగునీటి కొరతపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను అందుబాటులో తెచ్చుకోవాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తక్షణం జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలన్నారు. చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. గతంలో గ్రామాలలో వినియోగించిన త్రాగునీటి వనరులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. ప్రయివేటు మంచినీటి బావులను గుర్తించాలని త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. నీటిపారుదల అధికారులు సేద్యంకంటే త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు సాగునీరు వృధా కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలు, పంచాయతీ లలో పైపులైన్ల లీకేజీలను గుర్తించి నీరు వృధాకాకుండా సత్వరమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, సి.పి.ఓ.సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యుడి నిర్లక్ష్యం కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న యువకుడు

### కొడుకు పరిస్థితిని చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం





ఓ ఆర్ఎంపి వైద్యుడి నిర్లక్ష్యపు ట్రీట్మెంట్ వల్ల నిండు నూరేళ్లు జీవించాల్సిన యువకుడు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు... వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొగ్గుల జగన్మోహన్ రెడ్డి, నారాయణమ్మ, దంపతుల కుమారుడు బొగ్గుల జితేందర్ రెడ్డి 27 సంవత్సరాలు.. గత 18 రోజుల క్రితం జితేందర్ రెడ్డి కి జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న ఆర్ఎంపి వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా వైద్యుడు జ్వరం తగ్గేందుకు ఇంజక్షన్ వేసి పంపించేశాడు.. తిరిగి సాయంత్రం జ్వరం రావడంతో మళ్లీ అతని వద్దకు తీసుకెళ్లగా మళ్లీ ఇంజక్షన్ ఇచ్చి పంపించాడు.. ఇలా రెండు మూడు రోజులుగా ట్రీట్మెంట్ చేస్తూ జ్వరం తగ్గకపోగా ఒళ్ళు మొత్తం వాపు రావటంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు స్థానిక ఆర్ఎంపి వైద్యుడు రిఫర్ చేసిన ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఐదు రోజులు ట్రీట్మెంట్ అనంతరం పరిస్థితి విషమించిందని హైద్రాబాదు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుడు అయిదు రోజులు ట్రీట్మెంట్ అనంతరం సమస్య అర్థం కావడం లేదని నెలరోజులు అయితే అసలు సమస్య ఏందో గుర్తిస్తామని అక్కడ వైద్యులు చెప్పడంతో ఆందోళన మరింత పెరిగింది అప్పటికే సుమారు 12 లక్షల రూపాయలు వైద్య ఖర్చులకోసం ఖర్చు చేయడం జరిగింది. డబ్బు పెట్టే స్థోమత లేక హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ బాధితుని వైద్య రిపోర్టులు పరిశీలించిన వైద్యులు ఇది కేవలం డ్రగ్స్ ద్వారా ఇన్ఫెక్షన్ వచ్చిందని తెలియజేశారు. ఆ డ్రగ్స్ ఇచ్చిన ఆర్ఎంపి వైద్యున్ని అడగగా నేనేమీ ఇవ్వలేదు కేవలం పారాసెటమాల్ ఇంజక్షన్ మాత్రమే ఇచ్చానని దబాయించడంతో చేసేదేమీ లేక అక్కడి నుంచి మళ్లీ ఖమ్మం తరలించి కేవలం ఆక్సిజన్ మీదనే యువకుడు గాలి తీసుకుంటున్నాడు.. ఇదే విషయంపై బాధితుడి తల్లిదండ్రులు పది రోజుల క్రితం తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఆర్ఎంపి వైద్యుడు పై కేసు పెట్టినా కూడా పోలీసులు స్పందించడం లేదన్నారు.. అంతేకాకుండా తల్లిదండ్రులు ఆస్పత్రి సిబ్బందిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ తిరిగి తల్లిదండ్రులపైనే ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం పరువు నష్టం కేసు వేయడంతో బాధిత కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో కెళ్ళింది.. బాధితుడు తండ్రి మాట్లాడుతూ.. ఆర్ఎంపి వైద్యుడు ఖమ్మం లోని ఆసుపత్రి సిబ్బంది ఒక్కటై తన బిడ్డ ప్రాణాల మీదకు తెచ్చారని అది ప్రశ్నించినందుకు తిరగబడి మా పైనే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు పట్టించుకోని నిర్లక్ష్యంగా వైద్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

# జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ఉద్యోగాల్లో అవకాశం కల్పించండి

### ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ పూర్తి చేసిన అభ్యర్థుల వినతి

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



ఇటీవల తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కాలరీస్ ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్లలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ ఉద్యోగానికి ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ పూర్తి చేసిన అభ్యర్థులకు కూడా అవకాశం ఇవ్వాలని తెలంగాణ నిరుద్యోగుల జేఏసీ అభ్యర్థులు ప్రభుత్వాన్ని, సింగరేణి సిఎండి, ని వేడుకుంటున్నారు.. మంగళవారం వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత సింగరేణి కాలరీస్ లో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని. కానీ నోటిఫికేషన్ లో ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ పూర్తిచేసిన అభ్యర్థులకు అవకాశం కల్పించలేదని కావున మా యందు దయ తలిచి తమకు కూడా ఈ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ విద్యార్థుల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## 222 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

### సిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని బాన్సువాడ మున్సిపాలిటీ, బాన్సువాడ గ్రామీణ మండలం, బీర్కూరు, నస్రుల్లబాద్ మండలాలకు చెందిన 222 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు అనంతరం మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంజూరు చేసిన మూడు ట్రైస్కూటర్ లను పోచారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బారాస నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి ఎలాంటి లీగల్ నోటీసులు రాలేదు

### వస్తే తగు విధంగా స్పందిస్తానన్న ప్రభాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి27 : తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి నుంచి తనకు ఎలాంటి లీగల్ నోటీసులు రాలేదని మాజీ బీజేపీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... తనకు ఎలాంటి నోటీసులు అందలేదన్నారు. నోటీసులు అందితే న్యాయవాదులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. లీగల్ సెల్ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని ఆరోపణలు చేస్తున్నారని.. వాటికి నిజాలు చూపెట్టాలన్నారు. బీజేపీ పరువును కించపరిచేలా కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు.

## ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సింగరేణి ఏరియాలో ఖాళీగా ఉన్న ఆఫీస్ అటెండెంట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దరఖాస్తు చేసుకున్న ఇంటర్నల్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ, ఆఫీస్ అటెండెంట్ (టి అండ్ ఎస్ గ్రేడ్ హెచ్) రెండు పోస్టులకు గాను 33 మంది ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 30 మంది అభ్యర్థులు హాజరయ్యారని, ముగ్గురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు తెలిపారు. అదేవిధంగా రికార్డ్ అసిస్టెంట్ (టి అండ్ ఎస్ గ్రేడ ఈ) రెండు ఉద్యోగాలకు నలుగురు ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా నలుగురు హాజరయ్యారన్నారు. హాజరైన అభ్యర్థులందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులను ఎంపిక చేస్తామని సెలక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెలెక్షన్ కమిటీ సభ్యులు ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఐఈడీ డీజీఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం సత్యబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ప్రవేశ ఎంపిక పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

వచ్చే విద్యా సంవత్సరం (2024-25) లో బోయినపల్లి లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 5 వ తరగతిలో ప్రవేశానికై జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక పరీక్షలు నిర్వహింపబడుతున్నాయని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 నుండి 11 సంవత్సరాల్లో లోపు వయస్సు కలిగిన విద్యార్థిని, విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు.జిల్లా స్థాయిలో మార్చి 6న ఇందిరా గాంధీ స్టేడియం నందు ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని,ఇక్కడ ఎంపికైన వారు మార్చి 21న హైదరాబాద్ లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించే ఎంపిక పరీక్షలకు హాజరు కావలసి ఉంటుందని అన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కొరకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ జంప్ స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ ఫుట్,షటిల్ రన్, ఫ్లక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు పందెం, వయస్సు నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
28-02-2024


## ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహణ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చిన్న మండవ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐదవ తరగతి విద్యార్థులు కలిసి పాఠశాలకు నాలుగు కుర్చీలు వితరణగా ఇచ్చారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నాటి కవిత మాట్లాడుతూ విద్యార్థుల్లో సహాయం చేసే గుణం దానగుణం ఈ వయసులోనే అలవడడం చాలా మంచిది అని తెలియజేశారు విద్యార్థులందరూ మంచిగా విద్యను అభ్యసించి అందరూ మంచి మంచి స్థాయిల్లో స్థిరపడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు విద్యార్థులకు ఆశీస్సులు తెలియజేశారు. మరియు ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు ఏ రాధా రుక్మిణి ని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీనివాసరావు , కర్నాటి కవిత, వసంత , అంగన్వాడి కార్యకర్త నిర్మల,మధ్యాహ్న భోజన నిర్వాహకులు , పాఠశాల స్కావెంజర్ పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - పాలేరు



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకట గిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## సీతంపేటలో సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సీతంపేట గ్రామంలో 2వ వార్డ్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి మంజూరైన సిసి రోడ్లకు పోలూరి రామయ్య ఇంటి నుండి చంద్రకాని నాగరాజు ఇంటి వరకు సీసీ రోడ్ల నిర్మాణం కు శంకుస్థాపన. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నారపోగు కొండలరావు, ఆళ్ల రవీందర్, గ్రామ పెద్దలు కేతినేని వెంకటేశ్వర్లు,పోలూరి రామయ్య,పోలూరి బాబు, చంద్రకాని నాగరాజు, చంద్రకాని యల్లయ్య, చంద్రకాని నాగేశ్వరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కొండా గోపి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మధిరలో విజయ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో చింతకాని మండల బిజెపి యువమోర్చా అధ్యక్షులు కొండా గోపి .

## తీగల గిరిధర్ రెడ్డికి సన్మానం చేసిన జర్నలిస్టులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన తీగల గిరిధర్ రెడ్డిని తుంగతుర్తి జర్నలిస్టులు మంగళవారం ఘనంగా సన్మానించారు. సోమవారం తుంగతుర్తిలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన తీగల గిరిధర్ రెడ్డిని తుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామేలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

# ఎంపీ సీటు ఇస్తే గెలిచి చూపిస్తా...

**మల్కాజ్ గిరి ఎంపీ సీటును ఆశిస్తున్నా**
**45 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నాను...**
**కాంగ్రెస్ తోనే తెలంగాణకు న్యాయం.**
**సీఎం రేవంత్ రెడ్డి పనితీరు ప్రశంసనీయం...**
**ఆరు పథకాల అమలుతో ప్రజలకు ఎంతో న్యాయం**
**మల్కాజ్ గిరి సీటు కేటాయిస్తే గెలిచి చూపిస్తా**
**సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



తనకు ఎంపీ సీటు ఇస్తే గెలిచి చూపిస్తానని,మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే ఎంపీగా పోటీ చేస్తానని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాను. నేను రాజకీయ అరంగేట్రం చేసిన తొలి నాళ్లలోనే దివంగత భారత ప్రధాని ఇందిరా గాంధీని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించడంలో భాగంగా ఎన్.ఎస్.యు.ఐ నాయకునిగా విశేషంగా కృషి చేశానని తెలిపారు. తాను ఎన్. ఎస్.యు.ఐ విద్యార్థి నాయకునిగా ప్రారంభమైన నా రాజకీయ జీవితం యువజన కాంగ్రెస్ లో పలు పదవులు నిర్వహిస్తూ క్రమశిక్షణ గల నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేశానన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, 2004 ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పరిశీలకులుగా, 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (పిసిసి) సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. కాంట్రాక్ట్ రంగంలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడవై అన్నట్లు నా సొంత నిధులతో గత 30 ఏళ్లకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమాన్ని పిలుపునిచ్చినా చురుకుగా పాల్గొంటూ నా వంతు బాధ్యతగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశాను. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశానని, తాను కరుడుగట్టిన కాంగ్రెస్ వాడినని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాపై కక్షగట్టి అధికారాన్ని ఉపయోగించుకొని మా సొంత స్థలంను వివాదాస్పదంగా మార్చి నాపై తప్పుడు కేసులు పెట్టి రకరకాల ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. అంతేగాక టిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎదిరించేందుకు రైతుల పక్షాన పోరాటం చేశాను. బీఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వం పై న్యాయస్థానాలను నమ్ముకొని న్యాయ పోరాటం చేస్తున్నాను. ఇప్పటికైనా న్యాయస్థానాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. న్యాయం నా వైపే ఉందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలు ఇతర ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని నేను విస్తృతంగా ప్రచారం చేయడం జరిగిందిని, తెలంగాణ ఇచ్చిన పార్టీగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంక్షేమ రంగంలో ముందుకు దూసుకెళ్తుంద న్నారు. 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమల య్యాయి. మరికొద్ది రోజుల్లో 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, గ్యాస్ సబ్సిడీతో 500 కే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాల్సినటువంటి కార్యక్రమంలో భాగంగా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలు గెలిపించు కోవాల్సిన అవసరం ఉంది. మల్కాజ్ గిరి నియోజకవర్గం కూడా గెలవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అయితే పార్టీ అధిష్టానం నాకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాల

**కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





కాంగ్రెస్ పార్టీకి పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షులు రామ్ రెడ్డి నివాసంలో మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మండలంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తేవాలని ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.అక్రమ ఇసుక, బెల్లం, గుడుంబా వ్యాపారాలు చేసుకునే వాళ్ళు తక్షణమే బందు చేయాలని లేనియెడల ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. మన కార్యకర్తలు కూడా అలాంటి అక్రమ వ్యాపారా లు చేస్తే సహించనన్నారు. నూతన భవనాలు నిర్మించుకునే వాళ్ళకి తహసిల్దార్ దగ్గర టోకెన్ తీసుకొని ఇసుక తోలుకునే వెసులు బాటు కల్పించాలని ఎమ్మార్వో మహబూబ్ అలీకి సూచించారు. నిరుపేదలకి డబుల్ బెడ్ రూమ్ పంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో అలవాల షైనెష్, బత్తెం నాగేష్ లు ఏర్పాటు చేసిన దాశరథి బుక్స్టాల్‌ని ప్రారంభించారు. బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకొని స్వయం కృషితో ఎదగాలనే మీ ఉద్దేశం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నగేష్, కొత్త శేఖర్, గంగరబోయిన శీను, గండి వీరభద్రం, బిక్కు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాపోలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మెట్రో ఉదయం సీనియర్ జర్నలిస్టు ఆర్టీ ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి ని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాన్ని అందుకోవడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గ చంపాపేట్ లో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టుల సమావేశాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు మేడ వరపు రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాష్ట్ర, జిల్లాల స్థాయి కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్బంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంతోపాటు జర్నలిస్టుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యత, భరోసా సంక్షేమం కోసం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం లక్ష్యంగా పని చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరిచారు.తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ లో సభ్యులుగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పలు జిల్లాల జర్నలిస్టులు, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఇంటర్ ప్రశ్న పత్రాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన ఇంటర్ ప్రశ్న పత్రాలు ఈనెల 28 నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024 కు సంబందించిన మొదటి రెండవ సంవత్సరాల ప్రశ్న పత్రాలు సెట్ ఏ మరియు బి ప్రశ్నపత్రాలు తుంగతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు శనివారం పరీక్షల విభాగం రూట్ ఆఫీసర్లు కె కుమారస్వామి, నరేష్ ల ద్వారా ఆయా సెంటర్ల చీఫ్ సూపర్డెంట్లు కే ప్రభాకర్ రెడ్డి పి నీలా రాణి వాటిని తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లోని స్ట్రాంగ్ రూమ్ యందు భద్రపరిచారు. అనంతరం ఆయా సెంటర్ల చీఫ్ సూపరిండెట్లు మాట్లాడుతూ తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ బోర్డు రెండు పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్లుగా కేటాయించడం జరిగిందన్నారు. ఈ రెండు సెంటర్లలో జనరల్ మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 392 మంది, రెండవ సంవత్సరం మొత్తం విద్యార్థులు 361 మంది , మరియు ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 74 మంది, 63 మంది హాజరవుతున్నట్లు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు కె ప్రభాకర్ రెడ్డి, పి నీలారాణి డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు జి శ్రీనివాస్, సిహెచ్ నరేందర్ లు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 188 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 183 మంది, అదేవిధంగా ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరం 74 మంది, రెండవ సంవత్సరం 63 మంది విద్యార్థులు ,గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 204 మంది, రెండవ సంవత్సరం 178 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వారు తెలియజేశారు.

**శాలిగౌరారం మండలం**

## పెర్కా కొండారంలో దారుణ హత్య

**సొంత అన్నను హతమార్చిన తమ్ముడు రక్త సంబంధం అనుబంధం మంట కలిసిన వేళ**



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

శాలిగౌరారం మండల కేంద్రంలో పెర్కా కొండారం గ్రామంలో సోమవారం సాయంత్రం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో చర్లపల్లి వెంకన్న ను తన సొంత తమ్ముడు అయినా నవీన్ కత్తిపీటతో రెండు మూడు సార్లు బలంగా నరకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు ఈ హత్యకు గల కారణాలు వీరిద్దరికీ రెండున్నర ఎకరాల భూమి కలదు ఆరు నెలల క్రితం అట్టి భూమిలో అర్ధ ఎకరం అమ్మగా 20 లక్షల రూపాయలు వచ్చినాయి వాటిలో 12 లక్షలు అప్పులు కట్టగా మిగతా ఎనిమిది లక్షల రూపాయలు చెరి రెండు లక్షలు ఆకౌంట్లో వేసుకున్నారు మిగిలిన నాలుగు లక్షల రూపాయలు వారి అమ్మ పేరు మీద ఆకౌంట్లో వేయడం జరిగింది సోమవారం నాడు తన చిన్నాన కొడుకైన నరేష్ రేకుల ఇల్లు పొత్తులో ఉండగా దానిని రిపేరు చేయుటకు వెంకన్నను నవీను అడగగా వెంకన్న నా వాట నేను ఇస్తాను అని చెప్పాడు నవీను అడగగా నా దగ్గర డబ్బులు ఖర్చు అయ్యాయి నా దగ్గర లేవు అని చెప్పాడు దానితో ఇద్దరి మధ్యలో రెండు మూడు రోజుల నుండి ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. అదే విధంగా తీసింది పూర్తి వివరాలు తెలియాల్సింది.

## బిజెపి నేత ప్రభాకర్‌కు షాక్

**లీగల్ నోటీస్ పంపిన దీపాదాస్ మున్షీ**

హైదరాబాద్,ఫిబ్రవరి 27 : బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభా కర్‌కు కాంగ్రెస్ తెలంగాణ వ్యవ హారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ షాక్ ఇచ్చారు. ప్రభా కర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఎన్‌వీఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ నేతల నుంచి బెంజ్‌కారు లబ్ది పొందినట్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఆరోపణలపై రెండురోజుల్లో ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రూ. 10కోట్లకు పరువు నష్టం దావా చేయనున్నట్లు దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మాణిక్‌రావు ఠాక్రే స్థానంలో దీపాదాస్ మున్షీని డిసెంబర్‌లో కాంగ్రెస్ నాయకత్వం నియమించింది. అయితే, త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే.

TIMES OF VARTHA (28-02-24)RR_times of varha main (13-2).qxd 2/28/2024 6:30 AM Page 8



## వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు హతం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలోని గౌరు వీరయ్య యాదవ్ అనే వ్యక్తి కి సంబంధించిన గొర్రెలను ఆదివారం రాత్రి ఊరి లోని వీధి కుక్కలు అతని ఇంటి దగ్గర ఉన్న గొర్రెల పై దాడి చేసి ఇరవై గొర్రెలను చంపాయని అన్నారు.తనకు ఉండబడిన జీవనాధారం కోల్పోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకుని వీధి కుక్కల బారిన పడకుండా తగిన చర్యలు చేపట్టి గొర్రెలను నష్టపోయిన వ్యక్తికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు కోరుచున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా సైన్స్ ఫెయిర్ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అగస్త్య ఫౌండేషన్ వారు నిర్వహించిన రెండు రోజుల మెగా సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాంకు బాన్సువాడ మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చినటువంటి పిల్లలు దాదాపు 50 మోడల్స్ ని ఎగ్జిబిట్ చేయడం జరిగింది. వీటిలో 8 మోడల్స్ను విజేతలుగా నిర్ధారించి సర్టిఫికెట్స్, మెమంటోస్ ఇవ్వడం తో పాటు,విరామ కాలంలో పిల్లలకు లయన్స్ క్లబ్ నుండి స్నాక్స్ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి ప్రెసిడెంట్ అంజి రెడ్డి , కోశాధికారి రమణ లు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ఎంతగానో కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సైన్స్ టీచర్స్, విద్యార్థులు అదేవిధంగా అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధులు సంగమేశ్వర్, గొల్ల శంకర్ ,తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో బొక్కలతో నూనె తయారు కేంద్రం గుట్టురట్టు..

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ రెండవ రోడ్డుకు ఎద్దు మాంసం తో మంచి నూనె కల్తీ ,నూనె తయారీ కల్తీ, నూనె ఎద్దు మాంసంతో తయారుచేసి అమ్ముతున్నారు. చుట్టుపక్కల ప్రజలు దుర్వాసన పొగ రావడంతో ఇబ్బందులు గురయ్యారు. స్థానికంగా ఉన్న ప్రజలు ఏం చేస్తున్నారని ప్రశ్నించగా ఎద్దు మాంసం తో మంచి నూనె తయారు చేస్తున్నామని చిన్నారులు చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని పోలీసు అధికారులకు సమాచారం అందించడంతో హుటాహుటిన తరలివచ్చి విచారణ చేపడుతున్నారు. కల్తీ నూనె తయారు చేయడం పట్ల ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు. కల్తీ నూనె ప్రజలకు తినడం వలన అనేక రోగాల బారిన పడుతున్నందున ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని దుండగులను కఠినంగా శిక్షించి కల్తీ నూనె బారి నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## బాన్సువాడలో క్రికెట్ స్టేడియం స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏను రవీందర్ రెడ్డి మంగళవారం పాత బాన్సువాడలో క్రికెట్ స్టేడియం స్థలం పరిశీలించడం జరిగింది. ఈ కార్య క్రమంలో రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ ,బాన్సువాడ టౌన్ ప్రెసిడెంట్ మాసాని శేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, నస్రుల్లాబాద్ మండల ప్రెసిడెంట్ నందు పటేల్ , నార్ల రఘు ,తృప్తి నాగరాజు ,పాత బాలు , చందూర్ మండల్ వైస్ ఎంపీపీ దశ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

### లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: హరీష్

హైదరాబాద్,ఫిబ్రవరి 27 : కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్నా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంను ఉచితంగా అమ లు చేయాలని, లేదంటే మోస పూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేప థ్యంలో హరీష్ రావు ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పి.. ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైంది. నో ఎల్ఆర్ఎస్ - నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి.. ఇప్పుడు ఫీజు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనం. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో మేం చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశార

# విద్యార్థుల భవిష్యత్తు బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదే

### మైనర్లు వాహనం నడిపితే నడిపిన వారు, ప్రోత్సహించిన వారు జైలుకే

### సెల్ ఫోన్లతో సైబర్ నేరాలు, అనర్థాలు, నష్టాలే

### మన పిల్లల స్నేహితులతో వారం పది రోజులకు ఓసారి తల్లిదండ్రులు మమేకం కావాలి

### వారిని సత్ప్రవర్తన దిశగా దిశా నిర్దేశం చేయాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం








విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తు దిశగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉందని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల కాటిపల్లి రవీందర్ రెడ్డి విద్యాసంస్థల రవి హైస్కూల్ 39వ వార్షికోత్సవ వేడుకలు ఆర్మూర్ రోడ్డు లోని శ్రావ్య గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జ్ సునీత కుంచాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందన్నారు. నేటి సాంకేతిక యుగంలో సెల్ఫోన్లకు, లాప్టాప్ లకు అధికంగా అలవాటు పడుతున్న సందర్భాలను ప్రస్తావిస్తూ సెల్ ఫోన్ ల ద్వారా సైబర్ క్రైమ్ కి బానిసలు అవుతున్నారన్నారు. ఈ విధానానికి బానిసలై ఎన్నో విధాలుగా నష్టాలు, అనర్థాలు చోటు చేసుకుంటున్న సందర్భాలు లేకపోలేదన్నారు. వారికి తెలియకుండానే డబ్బులు నష్టపోతున్న సంఘటనలను గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వాలి కానీ అదొక పరిమితిలో మాత్రమే ఉండే విధంగా చూడాలన్నారు. తమ పిల్లలకు స్వేచ్ఛ ఇచ్చినప్పుడే వారిలో మంచి చెడులను మనతో పంచుకునే అవకాశాలు ఉంటాయనీ తెలిపారు. ఆడ, మగ పిల్లల మధ్య ఇంటి నుంచే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనేది ఆడ మగ పిల్ల మధ్యలో అవగాహన కలగజేయాలన్నారు. అంతేకాకుండా ప్రధానంగా నేటి రోజుల్లో పాఠశాలలో చదువుతున్న ప్రాయంలోనే వాహనాలు నడుపుతున్న పరిస్థితులను ప్రస్తావిస్తూ ఆ విధంగా ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్లకు వాహనం నడపడానికి అనుమతించి ప్రోత్సహించిన వారికి, నడిపిన వారిని తల్లిదండ్రులు జైలు పాలు అవుతారన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడంతో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్న వార్తలను ప్రసార మాధ్యమాలు, వార్తా పత్రికల్లోనూ ప్రతిరోజు చూస్తున్న సందర్భాన్ని గుర్తు చేశారు. ఆడపిల్లలు మాత్రమే అత్యాచారాలకు గురవుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి కానీ సమాజంలో మగ పిల్లలపై సైతం అత్యాచారాలు జరుగుతున్నాయనీ, అవి బయటకు రావడం లేదన్నారు. ఇకపోతే మన పిల్లల క్లాస్మేట్స్, ఫ్రెండ్స్ తో ప్రతి పది పదిహేను రోజులకు ఒకసారి తమ పిల్లల స్నేహితులను తమ ఇళ్లలోకి పిలిపించి వాళ్లతో మమేకమై విషయాలను చర్చించుకుని తెలుసుకోవచ్చన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సైతం ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. అప్పుడే సమాజంలో మానవతా విలువలతో పాటు ఒక క్రమ పద్ధతిలో వ్యవస్థ ముందుకు సాగే అవకాశాలు ఉంటాయన్నారు. ఇదిలా ఉండగా రవి హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఎన్నో సృజనాత్మక కార్యక్రమాలను, పోటీలను నిర్వహిస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం వివిధ పోటీలలో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి రాణించిన విద్యార్థులను ప్రశంస పత్రాలతో అభినందించారు. తదనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి సునీత కుంచాలను కాటిపల్లి రవీందర్ రెడ్డి విద్యాసంస్థల తరఫున ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ ను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాటిపల్లి రవీందర్‌రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ కాటిపల్లి మహేందర్ రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కాటిపల్లి సరళ మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఏ. శ్యామ్ కుమార్, కోశాధికారి రేణు మహేందర్ రెడ్డి, బి.ఎడ్ కాలేజ్ ప్రిన్సిపల్ కళ్యాణ్ చరణ్ గౌడ్, రవి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎంఆర్పిఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షునిగా పల్లేటి లక్ష్మణ్ మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం లో ఉప ముఖ్యమంత్రి పదవి మాదిగల కు కూడా కేటాయించాలని సూచించిన -మేడి పాపయ్య మాదిగ .... సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో తెలంగాణ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ అధ్యక్షతన జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా వంగాల వెంకన్న మాదిగ , రెడ పంగు కాశయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పుడపూడి ఉపేంద్రహా , వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేళ్లచెరువు ముక్కంటి మాదిగ, అధికార ప్రతినిధిగా పెదపంగు కాటమయ్య, ప్రచార కార్యదర్శిగా కందుకూరు వీరబాబు, బొల్లెపోగు స్వామి లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగలంతా ఏకమై ఏబిసిడి వర్గీకరణ పై డప్పు కు చెప్పుకు పెన్షన్ 4000 రూపాయలు అమలయ్యేంతవరకు మనమంతా పోరాటం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల మంది మాదిగలు ఉన్నారు కావున దామాషా ప్రాతిపదికన మాదిగలకు జరగాల్సిన న్యాయం జరగకుండా అన్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. మాదిగలంతా విద్య ఆర్థిక పరంగాహౌఅభివృద్ధి చెందాలన్నారు . గత ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకు దక్కకుండా అట్టి నిధులను ప్రాజెక్టుల పేరుతోటి పేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసి దళితుల కండల్లో మట్టి కొట్టిన ఘనత గత ప్రభుత్వం కేసీ ఆర్ దే అన్నారు. ఈ ప్రాజెక్టుల వలన వందల కొద్ది ఎకరాల భూమి పంటలు పండించు కొని లబ్ధి పొందుతున్నది అగ్రకులస్తులే అన్నారు. నా పేద దళితులకు ఎవరికీ నిండా ఎకర భూమి లేక అనేక ఇబ్బందులు పడుతున్న నా దళితులకు ప్రాజెక్టులు ఎందుకు ? వారికి కేటాయించిన నిధులను వారికే కేటాయించి మంచి జీవనోపాధి కల్పించాలని సూచించారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో పూర్తయినా సిసి.రోడ్డు నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ రాజీవ్ గృహకల్ప వార్డు మెంబర్ శ్రీకళ, స్థానిక నాయకులతో, మహిళా నాయకురాళ్ళతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో సిసి. రోడ్ల నిర్మాణానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. స్థానికవాసులు మిగిలిన సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టగలరని విజ్ఞప్తి చేశారు. స్థానికవాసులు కాలనీలోని సమస్యలను రాగం నాగేందర్ యాదవ్ కి విన్నవించగా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన డ్రైనేజీ సమస్యలను సత్వరమే చర్యలు చేపట్టే విధంగా వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డితో స్వయంగా చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ, చంద్రకళ, యోగి, మహేందర్, సుధాకర్, బసవయ్య, షఫీ, హరి, శ్రీను, సురేష్, సత్తర్, వెంకట్ రెడ్డి, కుటుంబరావు, జమ్మయ్య, మహిళా నాయకురాళ్లు దీప, కుమారి, సుధారాణి, గౌసియా, ఫాతిమ, శశికళ, సుజాత, స్వరూప, కళ్యాణి, లక్ష్మి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నూతనంగా ఎంపికైనటువంటి తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి.యస్ రాములు ,కరెంట్ గంగ రెడ్డి, కాంగ్రెస్ యూత్ లీడర్ కొండ పరశురాం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డితో పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే జర్నలిస్ట్ సమస్యలను వారి అభివృద్ధి కోసం పలు అంశాలు చర్చించారు.జర్నలిస్టులకు సంబందించిన అక్రెడేషన్ సమస్యల ను ,కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మీడియా మిత్రుల అందరికీ న్యాయం చేస్తామంటూ వారు హామీ ఇవ్వడం జరిగింది.అలాగే జర్నలిస్ట్ లపై జరిగే దాడులపై ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్ట్ పై దాడులు చేస్తే సహించేది లేదని దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జర్నలిస్టులకు మీడియా మిత్రులందరికీ అండగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు క్రాంతి కుమార్ చర్చించిన పలు అంశాలు పై తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

## గోపనపల్లిలో శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం

### అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. దేవాలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,గోపనపల్లి గ్రామం వాసులు, స్థానిక నేతలు, భక్తులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## మేడారం గ్రామంలో విషాదం

### అనారోగ్యంతో పూజారి సిద్దబోయిన దశరథం మృతి

ములుగు,ఫిబ్రవరి27 :జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో విషాదం చోటుచేసు కుంది. సమ్మక్క తల్లి పూజారి సిద్దబోయిన దశరథం అనారోగ్య కారణాలతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. కొద్ది రోజుల క్రితం దశరథం అన్న సిద్ధబోయిన లక్ష్మణరావు సైతం అనారోగ్య కారణాలతో మరణించారు. స్వల్ప వ్యవధిలోనే అన్నదమ్ముల మరణంతో మేడారం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కాగా, దశరథం మృతిపట్ల పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. స్వల్ప వ్యవధిలోనే సోదరులిద్దరు మృతి చెందడం బాధాకరమన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (28-02-24)RR_times of varha main (13-2).qxd 2/28/2024 6:30 AM Page 9



## పెళ్లి కావడం లేదని యువకుడు ఆత్మహత్య

### పెద్ద మల్లారెడ్డిలో విషాదం





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

పెళ్లి కావడం లేదనే మనస్థాపంతో యువకుడు బలవ మరణానికి. పాల్పడిన ఘటన గ్రామంలో మంగళ వారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోనికి వెళ్ళితే... గ్రామానికి చెందిన కోడూరు శ్రీకాంత్ గౌడ్ (32)కి చిన్నతనంలోనే తండ్రి మరణించాడు. కుటుంబం భారం మీద పడడంతో ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళాడు. 15 సంవత్సరాలు పాటు గల్ఫ్ దేశంలో ఉండగా శ్రీకాంత్ తన ఇద్దరు చెల్లెళ్ల పెళ్లి చేశాడు. ఆ తర్వాత గ్రామంలో ఇల్లు కట్టుకున్నాడు. పెళ్లి చేసుకుని ప్రదేశంలో సెటిల్ కావాలన్నా ఉద్దేశంతో ఏడాది క్రితం స్వగ్రామానికి వచ్చాడు. అప్పటినుంచి పెళ్లి సంబంధాలు చూసినప్పటికీ, సరైన అమ్మాయి దొరకపోవడంతో గత కొంతకాలంగా మానసికంగా కృంగిపోయాడు. తన తల్లి నరసవ్వ బీడీలు చుట్టేందుకు బయటకు వెళ్లగా, అదే సమయంలో ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత ఇంట్లోకి వచ్చిన తల్లి కుమారుడు ఉరి పెట్టుకోవడాన్ని చూసి బోరున విలపించింది. చుట్టుపక్కల వారి కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. శ్రీకాంత్ గౌడ్ ఆత్మహత్యతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు భిక్కనూర్ ఎస్సై ( 2) రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు..

## మద్యం సేవించిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివ నగర్

సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపినందుకు జి రాజలింగం తండ్రి రాజయ్యకు కామారెడ్డి జిల్లా రెండవ తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ప్రతాప్, రెండు రోజుల జైలు శిక్ష తో 200 రూపాయల జరిమానా విధించినట్లు సదాశివ నగర్ ఎస్సై తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరు కూడా తాగి వాహనాలు నడుపరాదని సదాశివనగరు స్ హెచ్ ఓ ఈ సందర్భంగా తెలియజేశారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల

నల్గొండ జిల్లా,తిరుమలగిరి మండలం, తాటిపాముల గ్రామం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కొడకండ్ల మండలం, మైదంచెరువు తండా సమీపంలో పెట్రోలి ంగ్ చేస్తున్న ఎస్సై శ్రావణ్ కుమార్ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను,ఇసుక రవాణా చేస్తున్న అక్రమార్కులను(డ్రైవర్లు) పట్టుకున్నారు. అదే సమయంలో తిరుమలగిరి నుండి దేవరుప్పుల మండలానికి వెళ్తున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తన వాహనాన్ని ప్రక్కను నిలిపి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను, అక్రమార్కులపై కేసు నమోదు చేయాలని తెలుపగా వెంటనే ఎస్సై శ్రావణ్ కుమార్ ఇసుక ట్రాక్టర్లను కొడకండ్ల మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పర్వతగిరి ఎస్సైగా గుగులోతు వెంకన్న

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా గుగులోత్ వెంకన్న మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించినా, ప్రజలకు ఇబ్బందులు కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రభుత్వమంటే రియల్ వ్యాపారం కాదు

- మిషన్ భగీరథపై ఇంతటి విమర్శలా
- ప్రజలకు మంచినీరు అందించే పథకంలో లాభనష్టాలా
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే

హైదరాబాద్,ఫిబ్రవరి27 : ప్రభుత్వమంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదు. ప్రజా సంక్షేమంలో లాభ నష్టాలు చూసుకోరు. ప్రజల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కోసం పెట్టే ఖర్చులో కూడా లాభం తీయాలనుకునేవారు వ్యాపారులు అవుతారు తప్ప పాలకులు కారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సీఎం రేవం త్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. సీఎం మిషన్ భగీరథపై మాట్లాడిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో లాభం వెతికేవాడు ముఖ్యమంత్రి కావడం మన దురదృష్ట కరమన్నారు. ప్రజలకు నిరంతరం సురక్షితమైన మంచినీరు అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చింది. దేశంలో ఎవరికీ సాధ్యం కాని విధంగా వంద శాతం ఇండ్లకు నల్లాల ద్వారా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయడం సాధ్యమయింది. ఇది ప్రభు త్వానికి లాభం తెచ్చే పని కాదు కాబట్టి, ఈ మిషన్ భగీరథ దం డుగ అని రేవంత్ రెడ్డి మాట్లాడడం అత్యంత శోచనీయమ న్నారు. మిషన్ భగీరథ కోసం మా ప్రభుత్వం రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తే, దాన్ని రూ.50 వేల కోట్లకు పెంచి చెబుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ద్వారా ఏం లాభం తెచ్చారని, దానికి తెచ్చిన అప్పుకు వడ్డీ ఎలా కడుతారని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యమైన, భావ దారిద్ర్యమైన ఆరోపణ ఇంకోటి ఉండదని మండిపడ్డారు. అసలు మిషన్ భగీరథ పథకం ఎందుకు తేవాల్సి వచ్చింది? దాని లక్ష్యం ఏమిటి? అనే విషయాలపై కనీస అవగాహన కూడా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాకముందు తెలంగాణ రాష్ట్రంలో మంచినీటి సౌకర్యం కలిగిన జనావాసాల సంఖ్య కేవలం 5,672 అయితే, 2023 పూర్తయ్యే నాటికి 23,930 ఆవాస ప్రాంతాలకు మంచినీళ్లు అందుతున్నాయి. 2014కు ముందు కేవలం 30 శాతం ఇండ్లకు మాత్రమే నల్లాల ద్వారా మంచినీటి సౌకర్యం ఉండేది. అది ప్పుడు వంద శాతానికి చేరుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వందకు వందశాతం నల్లాల ద్వారా మంచినీరు ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిందని సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా వెల్లడిం చిందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకాన్ని ప్రజల ఆరోగ్యం కాపాడిన గొప్ప సంజీవనిగా చూడాలి తప్పా అందులో లాభనష్టాలు బేరీజు వేసుకోవడం ఒక ప్రభుత్వాధినేతకు తగదని హితవు పలికారు. ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 48 లక్షల ఎకరాలకు నీళ్లు అందించిందని లెక్కలు, ఆధారాలతో సహా చెప్పినా వీరికి అవగాహన కలుగడం లేదన్నారు. రైతులకు



సాగునీరు ఇవ్వడాన్ని, ప్రజలకు మంచినీరు ఇవ్వడాన్ని కూడా లాభనష్టాలతో బేరీజు వేసుకునే ప్రభుత్వం ఒకటి వస్తుందని తెలంగాణ ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరన్నారు. ఆసరా పెన్షన్ల ద్వారా కూడా వేల కోట్లు ఖర్చు అవుతుంది. దాని వల్ల లాభం లేదంటారా? అని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన హామీలే మీకు ఉరితాళ్లుగా మారబోతున్నాయి. ముందు ఆ హామీల గురించి మాట్లాడాలని హితవు పలికారు. చివరిగా ఒక మాట.. రేవంత్ రెడ్డి ప్రతి సారి నా ఎత్తు గురించి వ్యాఖ్యా నిస్తు న్నారు. ఎవరెత్తు ఎంత అనేది ప్రజలకు అవసరం లేదు. ప్రజల కోసం ఎవరెంత ఆలోచిస్తున్నారో, ఎవరెంత పనిచేస్తున్నారో మాత్రమే వారికి అవసరమన్నారు.

## రాముడిని అవమానిస్తే ఊరుకుంటామా ?

- మంత్రి పొన్నం తీరుపై మండిపడ్డ బండి సంజయ్

సిద్దిపేట,ఫిబ్రవరి27 : తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వేడి కనిపిస్తోంది. ప్రధాన పార్టీలైనా బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీగా విమర్శలు గుప్పించుకుంటున్నాయి. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య సవాల్, ప్రతి సవాల్‌గా రాబోయే లోక్‌సభ ఎన్నికలు నిలుస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కరీంనగర్‌లో ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుందని, తానే దగ్గరుండి గెలిపిస్తానని మంత్రి పొన్నం అన్నారు. బండి సంజయ్‌ను ఓడగొడతానని పొన్నం సవాల్ విసిరారు. బండి సంజయ్ పొన్నంకు ప్రతి సవాల్ విసిరారు. ఈసారి కూడా తానే గెలుస్తానని, తాను గెలుస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామాకు సిద్ధమా అని బండి సంజయ్ ప్రతి సవాల్ విసిరారు. నా విశ్వాసాలతో రాముడు పేరిట పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడతా, నువ్వు నీ వాదనతో నీ అభ్యర్థిని నిలబెట్టు. నేను ఎంపీ ఎన్నికల్లో ఓడితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. మళ్లీ రాముడు, హిందూ ధర్మం గురించి మాట్లాడా. ఒకవేల నువ్వు ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటావా.? నేనేక్కడ తప్పు మాట్లాడలేదు. వాల్లది వాల్లు.. వాళ్ల అమ్మని అవమానించుకుంటున్నారు. వాళ్ల అమ్మకి పాదాభివందనం కూడా చేస్తాం.

## కరెంట్ లేక దుబ్బతండా వాసుల కష్టాలు

**నాలుగు రోజులుగా అవస్థలు పడుతున్నా పట్టించుకోని అధికారులు**

**విద్యుత్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన ప్రజలు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బతండా కొన్ని రోజులుగా కరెంట్ లేక అరిగోస పడు తోంది. నాలుగైదు రోజుల నుంచి తమ తండాకు కరెంట్ రావడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని దుబ్బతండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ రాకపోవడంతో తాగునీటికి, సాగునీటికి అష్టకష్టాలు పడుతున్నామని వాపోయారు. కరెంటు సమస్యను పరిష్కరించాలంటూ విద్యుత్ సిబ్బందికి మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. కరెంట్ అధికారుల తీరుతో విసిగిపోయిన తండా ప్రజలు, మంగళవారం వర్ధన్నపేట పట్టణంలోని కరెంట్ ఆఫీసుకు వచ్చి నిరసన తెలిపారు. తమ తండాకు కరెంట్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలంటూ విద్యుత్ అధికారులను నిలదీశారు. ఇదే విషయమై ఏఈ, డీఈని ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## కెటిఆర్ డిజాస్టర్ రాజకీయ నేత

- కెటిఆర్‌ను సిఎంగా ప్రకటిస్తే 3 సీట్లు మాత్రమే వచ్చేవి
- మేడిగడ్డ కుంగుబాటుపై బాధ్యతారాహిత్య ప్రకటనలు
- రోజా పులుసు రాణి అంటూ బండ్ల గణేశ్ విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి27 : కేటీఆర్ రాజకీయ పరంగా డిజాస్టర్ అని కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. వందల యూ ట్యూబ్ ఛానెల్స్ పెట్టి రేవంత్‌ని తిట్టిస్తున్నారన్నారు. కేటీఆర్ కాల్ చేస్తే ఆ పార్టీ అభ్యర్థులు పారిపోతున్నారన్నారు. మేం ఆరు గ్యారంటీలతో పాటు స్వేచ్ఛ అనే 7వ గ్యారెంటీ ఇచ్చామన్నారు. మీ హయాంలో ముఖ్యమంత్రికి చెప్పు చూపిస్తే ఎన్‌కౌంటర్ చేయించే వాళ్లని.. రాళ్లతో కొట్టి చంపించే వాళ్లన్నారు. కేటీఆర్‌ని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే 3 సీట్లు కూడా రాకపోయేవని బండ్ల గణెళిష్ అన్నారు. ఈ మేరకు బండ్ల గణెళిష్ మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రెచ్చిపోయారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడు తూ.. తండ్రి పేరు అడ్డు పెట్టుకునే కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కేసీఆర్ కొడుకుగా తప్ప కేటీఆర్‌కి ఏ గుర్తింపూ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోరాట యోధుడని.. బీఆర్ఎస్ పెట్టిన చిత్ర హింసలు, మానసిక క్షోభను అధిగమించి మరీ ముఖ్యమంత్రి అయ్యారని బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. కేటీఆర్ చుట్టూ వ్లైÑ లాగా ఈగో ఉంటుందన్నారు. రేవంత్ సీఎం కావడంతో కేటీఆర్ భాధపడుతున్నాడన్నారు. ఇల్లు కొనుక్కోవడానికి కేటీఆర్ అమెరికా వెళ్లారన్నారు. కేటీఆర్ హాయాంలో పని చేసిన ఆఫీసర్ల దగ్గర కోట్లాది రూపాయల నల్లధనం దొరుకుతోందన్నారు.ఏపీ మంత్రి రోజాపైనా బండ్ల గణెళిష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోజా డైమండ్ రాణి అని.. రేవంత్ ఫైటర్, జగన్ ఆక్సిడెంట్ సీఎం అని పేర్కొన్నారు. తండ్రి చనిపోతే సీఎం అయిన వ్యక్తులు ఉన్నా రన్నారు. పులుసు వండి పెట్టావ్ కాబట్టి.. పులుసు రాణి మాత్రమే కాకుండా రోజా ఐటం రాణి అని పేర్కొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్‌ను సరఫరా చేయాలి

**ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయంతో విద్యార్థుల ఇబ్బంది**

**డిఈ శంకేసి మల్లికార్జున్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:





వరంగల్ నగరంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరాను అందించేం దుకు సిబ్బంది కృషి చేయాలని వరంగల్ డివిజ నల్ ఇంజనీర్ శంకేసి మల్లికార్జున్ ఆదేశించారు. ధర్మారంలోని అదిదేవ్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నాడు వరంగల్ డివిజన్ పరిధిలోని శంభునిపేట్, కరీమాబాద్, మాము నూర్, ఏజే మిల్, ఫోర్ట్ రోడ్, గొర్రెకుంట సెక్షన్స్ పరిధిలో ఏర్పాటు విద్యుత్ సిబ్బంది సమావేశా నికి ముఖ్యఅతిథిగా హాజరై, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ వినియోగ దారులందరికీ నాణ్యమైన విద్యుత్ నిరంతరముగా అందించేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. లైన్లు మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్లు మరమ్మత్తులు జరిపే ముందు ఆయా వినియోగదారులకు, పై అధికారులకు విధిగా ముంద స్తు సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాతనే సదరు పనులు కొనసాగిం చాలని సూచించారు. త్వరలో జరగనున్న ఎస్ఎస్ సి, ఇంటర్ వార్షిక పరీక్షల సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన వినియోగ దారులందరికీ లబ్ధి చేకూరేలా చూడాల న్నారు. వినియోగదారు లు కూడా విద్యుత్తు సంస్థకు సహకరించాలని, ప్రతి వినియోగదారుడు మీటర్ ద్వారానే విద్యుత్తు వినియోగించుకోవాలని కోరారు. విద్యుత్ చౌర్యానికి ఎవరు పాల్పడవద్దని కోరారు. సిబ్బంది కూడా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బంది వీధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన సహించేది లేదన్నారు. సిబ్బంది వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరిం చవద్దని, సమన్వయంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈలు గణేష్, సర్వే శ్వర్, ఏఈలు, లైన్స్పెక్టర్లు, ఫోర్ మెన్లు, లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య మహిళలా అక్షతా మూర్తి

**భద్రత లేకుండా బెంగుళూరులో పర్యటన**

లండన్,ఫిబ్రవరి27 : ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుటుంబం బెంగళూరు వీధుల్లో పర్యటించింది. ఆయన తన సతీమణి సుధామూర్తి, కుమార్తె, యూకే ప్రథమ మహిళ అక్షతా మూర్తి, మనవరాళ్లతో కలిసి రాఘవేంద్ర మఠ్‌కు వెళ్లారు. సామాన్య ప్రజల వలే రోడ్డుపై దుకాణాల వెంట తిరుగుతూ మార్కెట్లోకి కొత్తగా వచ్చిన పుస్తకాలను పరిశీలించారు. ఆ సమయంలో వారి దగ్గర్లో ఎలాంటి భద్రతా లేకపోవడం గమనార్హం. ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ భార్య అక్షతా మూర్తి అన్న సంగతి తెలిసందే. ఆమె కూడా సామాన్యురాలిలా తిరుగాడారు. ఈ వీడియో సరిగ్గా ఎప్పుడు తీశారో స్పష్టత లేనప్పటికీ.. వారి నిరాడంబరతకు మరోసారి ప్రశం సలు కురుస్తున్నాయి. ఇటీవల ఇలాంటి దృశ్యమే ఒకటి వెలుగులోకి వచ్చింది. బెంగళూరులోని ఒక పాపులర్ ప్లేస్‌లో ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదిస్తూ ఈ తండ్రీకుమార్తె కనిపించారు. నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. అలాగే ఇటీవల అక్షత ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. యాన్ అన్‌కామన్ లవ్: ది ఎర్లీ లైఫ్ ఆఫ్ సుధా అండ్ నారాయణ మూర్తి' పేరిట చిత్రా బెనర్జీ అనే రచయిత ఆ పుస్తకాన్ని రచించారు. గత ఏడాది జరిగిన జీ20 శిఖరాగ్రసదస్సులో భాగంగా తన భర్త, యూకే పీఎం రిషి సునాక్‌తో కలిసి అక్షత మనదేశంలో పర్యటించిన సంగతి తెలిసిందే.

## బండి ప్రజాహితయాత్రలో ఉద్రిక్తత

- బిజెపి యాత్రను అడ్డుకున్న కాంగ్రెస్
- ఇరు పార్టీల మధ్య పరస్పర ఘర్షణ
- పోలీసుల రాకతో చల్లారిన వాతావరణం

సిద్దిపేట,ఫిబ్రవరి27 : బీజేపీ నేత బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్ర సిద్దిపేట చేరుకోగా.. అక్కడ కాంగ్రెస్ శ్రేణులకు, బీజేపీ శ్రేణులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామంటూ కాంగ్రెస్ శ్రేణులు వచ్చారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు.. భారీగా మోహరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాహిత యాత్ర క్యాంపు వైపు రాకుండా నిలువరించారు. బీజేపీ నేతలను సైతం ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు పోలీసులు. హుస్నాబాద్ నియోజక వర్గంలో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి బీజేపీ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 28-02-2024


## రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు. సినిమా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వారు ముందుగానే ఫోన్లలోని డాటాను డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచా రాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేసులో మొత్తం పది మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

## తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా-2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా - 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు. జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు.

## తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్సెస్సీ లేదా మొదటి ఏడాది హాల్‌టికెట్ నంబరుతో థియరీ పరీక్షల హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండో ఏడాది వారు మొదటి సంవత్సరం లేదా రెండో ఏడాది హాల్‌టికెట్ నంబరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లలో ఫొటోలు, సంతకాలు, ఇతర సవరణలు అవసరమైతే కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి, సరిచేయించుకునే వెసులుబాటు ఉంటుంది.

## రుణమాఫీపై బహిరంగ చర్చకు రావాలి

గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.తెలంగాణ వచ్చినప్పుడు తాగుడుతో వచ్చే ఆదాయం రూ.10,700 కోట్లు.. నేడు రూ.45 వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. మహిళల కోసం వెంటనే బెల్ట్ షాపులు మూసేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ లక్ష రుణమాఫీ చేయకుండా బోల్తా పడ్డారని అన్నారు. సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్ని డిక్లరేషన్లు ఇచ్చారని ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. ప్రజలు గోల్ మాల్ కారని.. కాంగ్రెస్‌ను గోల్ మాల్ చేస్తారని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. దేశ బార్డర్‌లో మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్మీలు ప్రశాంతంగా ఉంటున్నారని చెప్పారు.

# రాజకీయ చదరంగంలో కౌన్ బనేగా చైర్మన్

- ఉత్కంఠ భరితంగా మారిన మునిసిపల్ చైర్మన్ ఎన్నిక
- చదరంఘాన్ని మరిపిస్తున్న ఎమ్మెల్యే అడుగులు
- కాంగ్రెస్ నుండి ముగ్గురు ఆశావాహులు ఏ ఒక్కరికి దొరకని హామీ.
- బిఆర్ఎస్, బిజెపి, స్వతంత్ర కౌన్సిలర్ల అడుగులు ఎటో?
- కోరంకు సరిపడా కౌన్సిలర్లు సమావేశానికి హాజరౌతారా?
- వెరీ గుడ్.. వెరీ వెరీ గుడ్ అనే కాంగ్రెస్ ఆశావాహుల నినాదం ఏ పరిణామాలకు దారి తీస్తుందో?



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

బుధవారం భువనగిరి పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో జరగబోవు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠ భరితంగా జరుగ నున్నాది. గతంలో రాజకీయాలకు అతీతంగా 31 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యలపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి వారిని పదవి చ్యూతులను చేశారు. తదనంతరం జరిగిన పరిణామాలలో కాంగ్రెస్ పార్టీ మునుసిపాలిటీకి కైవసం చేసుకున్నందుకు కావలసిన మద్దతు, ఎమ్మెల్యే ఓటుతో కలిసి 12 మంది కౌన్సిలర్లు మద్దతును కూడగట్టుకోవడంలో ఫలితం సాధించారు. మరో ఎనిమిది మంది కౌన్సిలర్ల మద్దతు పరోక్షంగా సమావేశంలో అధికార కాంగ్రెస్ పార్టీ సూచించి అభ్యర్థికి మద్దతు పలుకుతారని చైర్మన్ పదవి ఆశిస్తున్న ఆశావాహులైన రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ సతీమణి మహిళ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి, గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కాంటెస్ట్ చేసి కౌన్సిలర్ గా కొనసాగుతున్న పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ వారి వారి స్థాయిలో కేవలం పది నెలల కాలపరిమితి కలిగిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవి కోసం తీవ్రంగా పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గతంలోచైర్మన్ పదవి ఆశించి చైర్మన్, వైస్ చైర్మన్ లను దింపేందుకు కావలసిన 31 మంది కౌన్సిలర్లను ఏకం చేసి వారిని క్యాంప్ నిర్వహించి నేరుగా నో కాన్ఫిడెన్స్ మోషన్ మీటింగ్ హాల్ కు చేర వేసేందుకు కృషిచేసి, చైర్మన్ పదవి కోసం విఫల ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా సంఖ్యాబలం లేని భారతీయ అంతా పార్టీ మాత్రం తమకు చైర్మన్ పదవిని ఏ పార్టీ అయినా తమకు అంటగడితే తమ కౌన్సిలర్ల మద్దతు వారికి ఇస్తామని, లేకపోతే ఏ పార్టీకైనా తమ అభ్యర్థుల మద్దతు ఉండబోతుందని ఖరాఖండిగా ఉండబోదని,పార్టీ భావిస్తున్నట్లు ప్రముఖ నాయకులు తమ అభిప్రాయాంఅంటూ వ్యక్తపరిచారు.

ఇదిలా ఉండగా టిఆర్ఎస్ క్యాంపులో కొనసాగుతున్న 8 మంది వారు కూడా ఆ క్యాంపు నిర్వాహకుడి మాటమీద నిలబడుతారా?, లేకపోతే లోపాయికారి ఒప్పందాల మేరకు మీటింగ్ హాల్లో ప్లేట్ తిప్పి మరొక అభ్యర్థికి చేతులేత్తుతారా,లేక తమ మద్దతు కావలసినవారు తమకు వైస్ చైర్మన్ పదవి కట్టబెడితే ఆ పార్టీ అభ్యర్థికి మద్దతు పలుకుతారా లేకపోతే పరిస్థితులు ఎలా మారబోతున్నాయో అన్న అనుమానంతో కొట్టుమిట్టాడుతున్నారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ క్యాంపులో ఉన్న వారు కూడా బిఆర్ఎస్ క్యాంపులో ఉన్న వారితో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల తో గతంలో ఉన్న సంబంధాలు ఉన్నవారు ఆయనపై అభిమానంతో ఆయన/ఆమె పేర్లు చైర్మన్ పదవికి ప్రతిపాదిస్తే వారు ప్లేట్ మార్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అదేవిధంగా కాంగ్రెస్ క్యాంపులో ఉన్న వారు కూడా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రతిపాదించే వ్యక్తికి ఓటు వేస్తారా లేక వెరీ గుడ్.. వెరీ వెరీ గుడ్ అంటూ నేటి రాజకీయాలలో, అంతరంగికంగా నిగూడ అర్థం ఇచ్చే నినాదంతో ముందు పోతారా వేచి చూడాల్సిందే, జరగబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బరిలో దిగే అవకాశం అన్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి అన్న కుమారుడికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే, ఇప్పటికే జిల్లా రాజకీయాలను శాసిస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభిమాని పేరును ఆయన సూచిస్తే భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై చూపే అవకాశం మెండుగా కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో అంతర్లీనంగా నెలకొన్న గ్రూప్ తగాదాలు మరో మరో మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపితే భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై మెండుగా కనిపించే అవకాశం కనిపిస్తుందని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. గత పక్షం రోజులుగా భువనగిరి మున్సిపల్ ఎన్నికల సందడిలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడెం సంజీవరెడ్డి అసెంబ్లీ ఎన్నికల తర్వాత కనిపించక అయిపోయారు, తదనంతరం జరిగే ఏ పార్టీ కార్యక్రమాలలో కూడా పాల్గొనక పోవడంతో ఇంతకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడు ఉన్నాడా లేడా అన్న చర్చ కూడా పార్టీ కేడర్ లో కొనసాగుతుంది. అంతేగాక అసెంబ్లీ ఎన్నికల అనంతరం అండం సంజీవరెడ్డి ఇప్పటివరకు జిల్లాస్థాయిలో, నియోజకవర్గం స్థాయిలో నిర్వహించబడే ఏ పార్టీ కార్యక్రమాలలో కూడా ఆయన పాల్గొనకపోవడం, జిల్లా పార్టీ కార్యవర్గానికి, మండల పార్టీ, పట్టణ పార్టీ కార్యకర్తలను నియమించకపోవడంతో పార్టీలో ఎవరికి వారే కాంగ్రెస్ లీడర్లే అన్న చందాన కొనసాగుతున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చెస్ ఆటను మరిపిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. లేకపోతే ఇటీవల తెరపైకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కొత్త నినాదం వెరీ గుడ్‌లివెరీ వెరీ గుడ్ నినాదం వినూత్న రాజకీయ నినాదం ఏ రాజకీయ పరిణామాలకు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే.

# రైతు ప్రయోజానలకు దెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకో వాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డా. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తిపోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటిలు కట్టోద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకుపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాపర్ డ్యామ్ కట్టి రీపేర్ చేయొచ్చన్నారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ మీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజి పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుచెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పేరుతో ఇచ్చిన బిల్డప్ చాలు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ చురకలంటించారు. ముందు చేయాల్సిన పని చేయండని ప్రభుత్వ పెద్దలకు హితవుచెప్పారు. కాగ్ రిపోర్ట్ భగవద్గీత కురాన్, బైబిల్ కాదని గత కాంగ్రెస్ పాలకులే చెప్పారని పేర్కొన్నారు. చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే అనుమతి తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి.. దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తా మని స్పష్టం చేశారు. దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి.. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తా మన్నారు. అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు, గుండ్ల వాగు, మూసీ ప్రాజెక్ట్, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయి. పాడైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయి. ఓ కాపర్ డ్యాం నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే.. అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే మేం చెప్పాం. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలి. కాపర్ డ్యాం నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించండి.' అని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు.కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240 టీఎంసీల వినియోగం.. ఇలా అన్నింటి సమహారమే కాళేశ్వరం అని కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే అన్నట్లు ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అందుకే కాళేశ్వరంలో పొంగిపొర్లుతున్న నీళ్లను ప్రజలకు చూపిస్తాం. మేడిగడ్డకు కూడా మా పార్టీ ప్రతినిధి బృందం వెళ్తుంది. 40 లక్షల ఎకరాలకు నీరు అందించే కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో కేసులు వేసి ప్రాజెక్టు కట్టకుండా అడ్డంకులు సృష్టించింది. ఈ ప్రాజెక్టు పూర్తైతే కేసీఆర్ కి పేరు వస్తుందని దుర్మార్గంగా వ్యవహరించింది. కాంగ్రెస్ కుట్రలకు దాటుకుని 400 పైగా అనుమతులు సాధించాం.' అని పేర్కొన్నారు. ఆకలికేకల తెలంగాణ అన్నం గిన్నెగా మారిందని... దేశానికి అన్నపూర్ణగా రూపొందుకుందని అన్నారు. 'రైతులు 3 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. ఎకరం రూ.3 లక్షలు ఉన్నది ఈ రోజు రూ.30 లక్షలైంది. ఇవన్నీ కాళేశ్వరం ద్వారా అందిన ప్రతి ఫలాలు కాదా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాజీమంత్రులు గంగుల కమలాకర్, జగదీవ్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి27 : తెలంగాణలో మరో ఉపఎన్నికకు రంగం సిద్ధమయింది. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలయ్యింది. మార్చి 4న నోటిఫికేషన్ వెలువడనుండగా.. అదే రోజు నుండి నామినేషన్లు స్వీకరణ ఉంటుంది. మార్చి 11వ తేదీతో నామినేషన్లు స్వీకరణ గడువు ముగుస్తుంది. మార్చి 12న నానేషన్ల పరిశీలిస్తారు. మార్చి 14 వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడు వు ఉంటుంది. మార్చి 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుంది. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ కోటాలో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేశారు. బీఆర్ ఎస్‌ను వీడి.. హస్తం అందుకున్న ఆయన.. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తర పున పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీ నామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయి ంది. దీంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. లోక్ సభ ఎన్నికలకంటే ముందే ఇక్కడ ఎమ్మెల్సీ ఉపఎన్నిక నిర్వహించాలని ఈసీ నిర్ణయిం చింది. ఈ మేరకు సోమవారం షెడ్యూల్ విడు దల చేసింది. కాగా.. ఇటీవల జరిగిన ఎన్ని కల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే లుగా గెలిచిన కడియం శ్రీహరి, కౌశిక్ రెడ్డి సైతం ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ నుంచి, కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీలయ్యారు. గవర్నరర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ లు ఎంపికయ్యారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా కాంగ్రెస్ దక్కించుకుంటుందా లేక బీఆర్ఎస్ గెలుస్తుందా అన్నది ఆసక్తిగా మారింది.

## మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చిన హామీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారు..ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. సోనియా మాటిస్తే తెలంగాణలో తప్పకుండా చేస్తామన్నారు. ఆర్థికంగా నియంత్రణ పాటిస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. నూటికి నూరుశాతం గ్యారంటీలు అమలు చేస్తాం.. ఎవరెన్ని ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా నమ్మొద్దని సూచించారు. దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తామని తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి.. రూ.1,500కే దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కేంద్రంలోని భాజపా రూ.1,200కి పెంచింది. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుంది' అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ రోజూ దష్ప్రచారం చేస్తోందన్నారు. 200 యూనిట్లు వాడే వారికి మార్చిలోపు జీరో కరెంట్ బిల్లు వస్తుందని చెప్పారు భట్టి. పథకాల అమలులో ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు.

## వైకాపా నుంచి ప్రాణహాని ఉంది

- రక్షణ కల్పించాలని రేవంత్ సర్కార్‌కు దస్తగిరి వినతి
- వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీచేస్తానని వెల్లడి
- కేసులో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరు

హైదరాబాద్,ఫిబ్రవరి27 : ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పులివెందుల నుంచి పోటీ చేస్తానని.. సీఎం జగన్‌ను ఢీకొడతానని వివేకా కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి సవాలు చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దస్తగిరి అప్రూవర్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన బెయిల్ పైన విడుదల అయ్యారు. ఈ కేసు విచారణలో భాగంగా హైదరాబాద్ లోని నాంపల్లి కోర్టుకు దస్తగిరి హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వం నుంచి తనకు ప్రాణహాని ఉందని చెప్పారు. ఏపీలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంచలనాత్మకం అయినదని, దాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం తనను ప్రలోభాలకు గురి చేస్తుందని దస్తగిరి ఆరోపించారు. తనను భయభ్రాంతులకు గురిచేయాలని వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిం చిందని దస్తగిరి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి అందరూ తనను బెదిరించిన వారిలో ఉన్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ దర్యాప్తు అధికారి రాం సింగ్ పై తప్పుడు ఆరోపణలు చేసేలా తనపై ఒత్తిడి చేశారని అన్నారు. వివేకా కేసు విషయంలో ఏపీలో రాజకీయంగా వైసీపీపై ఎఫెక్ట్ పడుతుంది కాబట్టి.. ఓట్లు పడని పరిస్థితి ఉంటుందని అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066